**మంచిమాట**

సంతోషం సీతాకోకచిలుక లాంటిది. అందుకోవాలని వెంటపడితే చిక్కకుండా ఎగిరిపోతుంది. మన పని మనం చేసుకుంటూ ప్రశాంతంగా కూర్చుంటే వచ్చి పైన వాలుతుంది.



TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 29 శుక్రవారం, జనవరి 30, 2026 , పేజీలు - 12 వెల : 2/-


## దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

- ఐరోపా సమాఖ్యతో ఒప్పందంపై మోడీ
- రాష్ట్రపతి ప్రసంగం ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించదని వ్యాఖ్య



**న్యూఢిల్లీ,జనవరి 29 :** పార్లమెంటు సమావేశాలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియాతో ప్రధాని మోదీ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకుంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధి సౌభాగ్యాలే లక్ష్యంగా పథకాలు, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఆధునిక సాంకేతికతలో మార్పులకు అనుగుణంగా తామూ మారతామని చెప్పారు. అయితే, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల స్థానాన్ని సాంకేతికత భర్తీ చేయజాలదని కూడా ప్రధాని మిగతా2లో...

## అజిత్ పవార్‌కు కన్నీటి వీడ్కోలు..

- ముగిసిన అంత్యక్రియలు



2లో



## వనం వీడి.. జనంలోకి సమ్మక్క..

- గౌరవంగా గాల్లోకి ఎస్పీ కాల్పులు..!

**మేడారం,జనవరి 29 :**ఆసియాలోనే పెద్దదై న మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆదివా సీలు దేవతామూర్తిగా కొలిచే సమ్మక్క గద్దెపై కొలు వుదీరింది. శు క్రవారం చిలుకల గుట్ట వద్ద పూజలు చేసిన పూజారులు మేడారానికి సమ్మక్కను తీసుకొచ్చారు. తల్లికి గౌరవ సూచకంగా ములుగు ఎస్పీ సుధీర్ రామ్‌నాథ కేకన్ గాల్లోకి కాల్పులు జరిపారు.రెండేళ్లకోసారి జరిగే మిగతా2లో...

## జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి

### పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే

### ఉభయ సభల్లో ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ,జనవరి 29 :** దేశ ఆర్థిక గమనానికి దిక్సూచిగా నిలిచే ఆర్థిక సర్వేను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2025-26 ఆర్థికసర్వే ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తర్వాత రాజ్యసభలో కూడా మంత్రి సర్వేను ప్రవేశపెట్టారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది.గత ఆర్థిక సంవత్సరంలో భారత్ సాధించిన అభివృద్ధి, ఎదురైన సవాళ్లు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు తదితర కీలక విషయాలను ఆర్థిక సర్వేలో ప్రస్తావిస్తారన్న విషయం మిగతా2లో...



## ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ

- కేరళ అసెంబ్లీ ఎన్నికలపై నేతల చర్చ

**న్యూఢిల్లీ,జనవరి 29 :** కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలతో సమావేశమయ్యారు. బుధవారం పార్లమెంటులో ఖర్గే కార్యాలయంలో కొన్ని గంటలపాటు ఈ సమావేశం జరిగింది. గతవారం కేరళలో జరిగి న కీలక సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. మిగతా2లో...

## అదృష్టంతో విజయం వరించదు

- కృషి, లక్ష్యం ఉంటేనే సాధ్యం
- గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం
- హార్వర్డ్‌లో భారతీయ విద్యార్థులతో సిఎం రేవంత్



2లో

## మేడారం జాతర గిరిజనుల మహాకుంభమేళా


- దేశంలోనే అతి పెద్ద గిరజనుల పండగ
- కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం
- కిషన్‌రెడ్డితో కలసి గద్దెల వద్ద మంత్రుల ప్రత్యేక పూజలు



**మేడారం,జనవరి 29 :** మేడారం సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేకంగా గద్దెలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి మిగతా2లో...

## నేటి విచారణకు రాలేను

- మున్సిపల్ ఎన్నికలతో బిజీగా ఉన్నా...
- ఇకముందు విచారణకు సహకరిస్తా
- నోటీసులను ఎర్రవల్లికి పంపించండి
- విచారణ కూడా ఇక్కడే చేపట్టాలి
- సిట్ నోటీసులకు కెసిఆర్ సమాధానం



**హైదరాబాద్,జనవరి 29 :** సిట్ నోటీసులపై తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు స్పందించారు. ఈ మేరకు గురువారం సిట్ అధికారులకు ఆయన లేఖ రాశారు. నేటి విచారణకు హాజరు కాలేనని ఆ లేఖలో కేసీఆర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. ఆ లేఖలో కేసీఆర్ ఇంకా ఏమన్నారంటే.. మిగతా2లో...

## మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు భూమి అప్పగింత

- చరిత్రలో నిలిచిపోయే రోజ అన్న డిప్యూటి సిఎం
- ఆదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్ పోర్టులను త్వరితగతన పూర్తి చేయాలి
- బేగంపేట సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



2లో

## వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నంలో సిట్

- కెసిఆర్‌కు నోటీసులపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్,జనవరి 29 :** జరిగిన వాస్తవాలు తెలుసుకోవడానికి సిట్ ఎవరికైనా నోటీసులు ఇవ్వొచ్చని స్పష్టం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేశారు. సిట్ సంపూర్ణ విచారణ జరిగితేనే తెలుస్తుందని.. నిజాలు బయటకు వస్తాయని తెలిపారు. ఈ విషయంలో వాస్తవాలు వెలుగులోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు మిగతా2లో...

## జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ రియల్ జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి చెందే అవకాశం ఉందని ఆర్థిక సర్వే తేల్చింది. సుస్థిర దేశీయ డిమాండ్, స్థూల ఆర్థిక అంశాలు సానుకూలంగా ఉండటంతో భారత ఆర్థిక ప్రగతికి ఢోకా లేదని ఆర్థిక సర్వే తేల్చింది. ఈ సర్వే ప్రకారం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి కాస్త ఆందోళనకరంగానే ఉంది. ప్రతికూల అంశాల ప్రాబల్యం కొనసాగు తోంది. ఫలితంగా ప్రపంచ ఆర్థిక ప్రగతి ఓ మోస్తరు స్థాయిలోనే కొనసాగుతుంది. స్థూలంగా చూస్తే వస్తువుల ధరలు ఈ ఏడాదిలో స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది. కృత్రిమ మేధతో ఆశించిన మేర ఆర్థిక ఫలాలు అందకపోతే ఆస్తుల విలువ తరిగి ఆర్థికరంగంపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. భౌగోళిక అనిశ్చితుల కారణంగా పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత నెమ్మదించవచ్చు. ప్రస్తుత పరిస్థితి నిలకడగా ఉన్నా రాబోయే రోజుల్లో ప్రతికూలతలు పెరిగి పరిస్థితి వికటించే అవకాశం ఉందని కూడా ఆర్థిక సర్వే అంచనా వేసింది.అమెరికా సుంకాల భారం ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు తీసిందని ఆర్థిక సర్వే తేల్చింది. సుంకాల విధింపు తరువాత జీడీపీ వృద్ధి అంచనాలు తగ్గినా వాస్తవంలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం చేపట్టిన వ్యవస్థాగత మార్పులు, విధానపరమైన నిర్ణయాల కారణంగా సుంకాల భారాన్ని భారత్ తట్టుకోగలిగిందని ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ ఆ÷ర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్ తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బ్జడెట్‌కు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ.. దేశ జీడీపీ 6.8-7.2 శాతంగా ఉండొచ్చు. గతేడాదితో పోలిస్తే అంచనాలను పెంచింది. 2025-2026కు జీడీపీ అంచనాలను 7.4 శాతం నుంచి తగ్గించింది. ఇటీవల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.4? వృద్ధి రేటు నమోదుకావొచ్చని గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వశాఖ అంచనా వేసిన సంగతి తెలిసిందే. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 4.8శాతం. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో అది 4.4 శాతంగా ఉంటుందని సర్వే అంచనా వేసింది. అంతర్జాతీయంగా అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ.. 2026-2027కు భారత్‌లో స్థిరమైన వృద్ధి నమోదవు తుందని అంచనా వేసింది.వికసిత్ భారత్‌ను సాధించడంలో వ్యవసాయ రంగం కీలకపాత్ర పోషిస్తుంది. దేశీయంగా తయారీ, ఎగుమతులు ఎలక్ట్రానిక్ రంగం వృద్ధికి దోహదం చేస్తున్నాయి. ఇందులో మొబైల్ తయారీ కీలకం. పదేళ్లలో ఉత్పత్తి విలువ 30 రెట్లు పెరిగి.. రూ.18వేల కోట్ల నుంచి రూ.5.45 లక్షల కోట్లకు చేరింది. డిజిటల్ సేవల విషయంలో గ్రామాలు, పట్టణాల మధ్య అంతరం తగ్గుతోంది. ఇటీవల భారత్-ఈయూ మధ్య

## మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు భూమి అప్పగింత

**హైదరాబాద్,జనవరి 29 :**ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మామునూరు ఎయిర్‌పోర్ట్ కు అవసరమైన భూమిని సేకరించి గురువారం కేంద్ర విమానయాన శాఖకు అప్పగించడం చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్ట్ కు అవసరమైన 300 ఎకరాల భూమిని కేంద్ర వైమానిక శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు అప్పగించడం చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం బేగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. మామునూరు తరహాలోనే ఆదిలాబాద్, కొత్తగూడెం పట్టణాల్లో ఏర్పాటు చేయదలచిన ఎయిర్‌పోర్ట్ ల నిర్మాణం పనిని వేగవంతం చేయాలని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. తెలుగు గడ్డపై పుట్టిన వ్యక్తి కేంద్రంలో వైమానిక శాఖ మంత్రిగా ఉండడం అభినందనీయమని వారు తెలంగాణ రాష్ట్ర అవసరాలను గుర్తిస్తూ సహకారం అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. 2007లోనే ఎయిర్‌పోర్ట్ అథారిటీతో మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ఒప్పందం చేసుకున్నప్పటికీ గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు పట్టించుకోక పోవడంతో వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం ఆలస్యమైందని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని టూ టైర్ సిటీలు అయినా కొత్తగూడెం ఆదిలాబాద్ లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే రామ్మోహన్ నాయుడును రాష్ట్ర క్యాబినెట్ మొత్తం కోరగా వారు సానుకూలంగా స్పందించి ముందుకు వెళ్లడం శుభసూచకం అని తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ 1930లో నిజాం కాలంలోనే పనులు మొదలుపెట్టారని ఇది ఆనాడు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్ట్ అని డిప్యూటీ సీఎం తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ భూ సేకరణకు 300 కోట్లు అవసరమని గుర్తించి వాటిని వెంటనే విడుదల చేసి వడివడిగా అడుగులు వేసి భూసేకరణ పక్రియను పూర్తి చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు.

## అదృష్టంతో విజయం వరించదు

**హైదరాబాద్,జనవరి 29 :** విజయం అనేది అదృష్టం వల్ల రాదని.. నిరంతర కృషి, లక్ష్యం పట్ల స్పష్టత ఉంటేనే సాధ్యమని తన విజయ మంత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో విద్యార్థులకు బోధించారు. భారతీయ విద్యార్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు సిఎం రేవంత్ క్యాంపస్‌ను సందర్శించారు . ఈ మేరకు విద్యార్థులతో తన ఆలోచనలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎలా అధిగమించాలో విద్యార్థులకు దిశానిర్దేశర చేశారు. విజన్ తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా అన్నిరంగాల్లో నూ మేటిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. తన పర్యటనలో భాగంగా సీఎం పలు కీలక సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటు న్నారు. ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో భారతీయ విద్యార్థులతో జరిగిన భేటీ.. రాజకీయ, విద్య, ఆర్థిక వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. సీఎం అమెరికా పర్యటన తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే కాకుండా విదేశాల్లో ఉన్న విద్యార్థులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉంది. విద్యార్థులతో జరిగిన చర్చా గోష్ఠిలో సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలను ఎలా పాటిస్తున్నామో చెప్పారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పొందుతున్న ఈ ప్రపంచ స్థాయి విద్య, కేవలం మీ కెరీర్ కోసమే కాకుండా దేశాభివృద్ధికి ఉపయోగపడాలని మార్గనిర్దేశర చేశారు. భారతీయ యువత మేధస్సు ప్రపంచాన్ని శాసిస్తోందని వ్యాఖ్యానించారు. హార్వర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ వేదికలపై హైదరాబాద్, తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన అవకా శాల గురించి ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు.

## మేడారం జాతర గిరిజనుల మహాకుంభమేళా

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మణ్ కుమార్ ఆలయ ప్రధాన ద్వారం వద్ద కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గిరిజన సంప్రదాయ డోలు,డప్పుల నడుమ ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు. తదనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం మాట్లాడుతూ, సమ్మక్కసారక్క జాతర దేశంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఇది గిరిజనుల మహాకుంభంగా నిలుస్తోంది. సుమారు 20 ఏళ్ల క్రితం నేను ఇక్కడికి వచ్చాను. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు మళ్లీ ఈ పవిత్ర జాతరకు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు అందిస్తోందని తెలిపారు. జాతర నిర్వహణకు సహకరిస్తూనే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు పాత మిత్రులని, పార్లమెంటులో కలిసి పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ధర్తీ ఆబా గిరిజన గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద 1 లక్ష కోట్లు పీఎం జన్-మన్ యోజన కింద 24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో గిరిజన వ్యవహారాల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటై, తొలి క్యాబినెట్ మంత్రిగా తాను బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. భగవాన్ బిర్సా ముండా వంటి గిరిజన వీరుల త్యాగాలను దేశం గౌరవిస్తోందని అన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ జాతర గిరిజన ప్రజల అతిపెద్ద పండుగ. నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు ఇక్కడికి వస్తారని తెలిపారు. జాతర ఏర్పాట్లలో భాగస్వాములైన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ములుగు, లక్నవరం, మేడవరం, తాడ్వాయి, బొగత జలపాతం ప్రాంతాల పర్యాటక అభివృద్ధికి 80 కోట్లు, రామప్ప దేవాలయ అభివృద్ధికి 140 కోట్లు, ఈ ఏడాది జాతర నిర్వహణకు 3.70 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సమ్మక్క-సారక్క పేరుతో 890 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుందని, పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. త్వరలో ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించు కుంటామని వెల్లడించారు. లక్షలాది మంది వచ్చే ఈ మహాజాతరలో భక్తులకు కనీస వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ, అంకితభావంతో పనిచేస్తున్న అధికారులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

## పకడ్బందీగా కొనసాగుతున్న మేడారం మహా జాతర

- అవసరమైన వారికి వైద్య సహాయం అందేలా ఏర్పాట్లు
- జాతరను నిరంతరం పర్యవేక్షిస్తున్న ప్రభుత్వం
- అధికారులతో మంత్రి పొంగులేటి ఆరా




**మేడారం,జనవరి 29:** తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర పకడ్బందీగా కొనసాగుతున్నది. సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం జాతర ఏర్పాట్లను గురువారం ఉదయం బైక్ ల పై జిల్లా కలెక్టర్ దివాకర ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. మేడారం జంపన్న వాగు వద్ద భక్తుల స్నానాలకు గల ఏర్పాట్లను, పరిసర ప్రాంతాల పారిశుద్ధ్యం స్వయంగా తిరిగి పరిశీలించిన మంత్రి పలు సూచనలు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చే మహా జాతరలో తప్పిపోయిన వ్యక్తులను తిరిగి వారి కుటుంబానికి చేర్చే దిశగా తప్పిపోయిన వ్యక్తుల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా పారిశుధ్య చర్యలు కట్టుదిట్టంగా నిర్వహించడం జరుగుతున్నది. జాతరలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిన ప్రభుత్వం ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తుందని అన్నారు. మేడారం పరిసరాలతో పాటు భక్తుల దర్శనానికి వెళ్లే అన్ని సెక్టార్లలో పరిశుభ్రత పాటించడం జరుగుతున్నది, అమ్మవారి గద్దెల వద్ద శానిటేషన్ సిబ్బందితో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టడం జరిగింది, అధికారుల నిరంతర పర్యవేక్షిస్తూ గద్దెల వద్ద బెల్లం, భక్తులు సమర్పించే మొక్కలు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ పర్యటనలు మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ÷ూష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని చెప్పారు. ఇక ఈయూతో వాణిజ్య ఒప్పందంతో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందం నుంచి భారత పారిశ్రామిక వర్గాలు లబ్దిపొందాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులను ఈయూ దేశాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శుభసూచికమన్నారు. రీఫార్మ్-పెర్ఫామ్- ట్రాన్స్‌ఫామ్ అంటూ బ్జడెట్ టోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోంది. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలి. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోంది. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వాటినుంచి తయారీదారులు లబ్ది పొందాలని కోరుతున్నాను. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని పేర్కొన్నారు. మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదని అన్నారు.

## అజిత్ పవార్‌కు కన్నీటి వీడ్కోలు.. ముగిసిన అంత్యక్రియలు

**మహారాష్ట్ర ,జనవరి 29 :** బారామతిలో విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఇవాళ ఉదయం బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కేంద్ర మంత్రులు అమిత్ షా , నితిన్ గడ్కరీ , మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిండే, ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితర రాజకీయ ప్రముఖులు ఈ అంతక్రియల్లో పాల్గొన్నారు.అజిత్ పవార్‌ను కడసారి చూసేందుకు ఆయన వర్గం ఎన్సీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున మైదానానికి వచ్చి అధినేతకు కన్నీటి వీడ్కోలు పలికారు. కాగా బుధవారం ఉదయం బారామతి విమానాశ్రయం సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం పాలయ్యారు. విమానం రన్‌వేపై దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో కుప్పకూలి మంటల్లో చిక్కుకుంది.దాంతో అజిత్ పవార్‌తోపాటు మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం బారామతికి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పవార్‌కు భార్య సునేత్ర పవార్, ఇద్దరు కుమారులు పార్థ్, జే ఉన్నారు.

## వనం వీడి.. జనంలోకి సమ్మక్క..

(మొదటి పేజీ తరువాయి)

మేడారం జాతరలో సమ్మక్క రాకతో భక్తజనం పులకించిపోయింది. నిన్న(బుధవారం) సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజులు గద్దెలపై చేరుకున్నారు. సమ్మక్క రాక సందర్భంగా శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. భక్తులు ఎదురుకోళ్లతో స్వాగతం పలుకగా.. డోలు, వాయిద్యాల నడుమ కోలాహలంగా గద్దెనెక్కింది సమ్మక్క. సమ్మక్క తల్లి కూడా రావడంతో భక్తజనం ఆమెను దర్శించుకొని, ఆశీర్వాదాలు తీసుకునేందుకు పోటీపడుతున్నారు.

## ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

దీంతో శశిథరూర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారని ఊహాగానాలు వినిపించాయి. ఈ తరుణంలో ఖర్గేతో, రాహుల్‌తో శశిథరూర్ సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశం అనంతరం థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. ' మా ఇద్దరి నాయకులతో మాట్లాడాను. మా చర్చలు సానుకూలంగా జరిగాయి. అంతా బాగానే ఉంది. మేము కలిసి నడుస్తాము. ఇంకేం చెప్పగలను. నేను ఎప్పుడూ పార్టీ కోసం ప్రచారం చేశాను. నేను వ్యక్తిగతంగా ఎక్కడా ప్రచారం చేయలేదు' అని అన్నారు. మీరు ఎన్నికల్లో పోటీ చేస్తారా? సిఎం పదవి గురించి ఈ సమావేశంలో చర్చించారా అని మీడియా అడిగిన ప్రశ్నకు.. 'ఈ విషయంపై మేము మాట్లాడుకోలేదు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడానికి నాకు ఇష్టం లేదు. ప్రస్తుతానికి నేను ఎంపిని. తిరువనంతపురం నుండి నా ఓటర్ల విశ్వాసం నాకు ఉంది. పార్లమెంటులో వారి ప్రయోజనాలను నేను చూసుకోవాలి. అది నా పని' అని ఆయన అన్నారు. ఈరోజు ఖర్గేతో, రాహుల్‌గాంధీతో చర్చలు సజావుగా సాగినందుకు వారికి శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి విచారణకు రాలేను

(మొదటి పేజీ తరువాయి)

'మున్సిపల్ ఎన్నికల నామినేషన్ పక్రియలో బిజీగా ఉన్నాను. నామినేషన్ల దాఖలుకు రేపే ఆఖరి రోజు. పలువురు అభ్యర్థులకు బీఫాంలు ఇవ్వాల్సి ఉంది. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని సిట్ ఇచ్చిన నోటీసులకు కేసీఆర్ స్పందించారు. సిట్ నోటీసులకు కేసీఆర్ ప్రత్యుత్తరం పంపారు. శుక్రవారం విచారణ రాలేనని పోలీసులకు తెలిపారు. తనను ఎర్రవల్లిలో విచారణ చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు రేపే చివరి తేదీ అయినందున విచారణకు రాలేనని వివరించారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేసీఆర్ వెల్లడించారు. 160 సీఆర్‌పీసీ కింద విచారణను ఒకే ప్రాంతంలో చేయాలన్న నిబంధనలు లేవని పేర్కొన్నారు. భవిష్యత్తులో నోటీసులన్నింటిని ఎర్రవల్లికే పంపాలని ప్రత్యుత్తరంలో కేసీఆర్ కోరారు.సిట్ అధికారులు గురువారం తనకు నోటీసులు జారీ చేయడంపై కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు నందినగర్‌లోని నివాసంలో అందుబాటులో ఉండాలని వారు కోరారు. అయితే.. మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు శుక్రవారమే ఆఖరు తేదీ కావడంతో.. అభ్యర్థులను ఖరారు చేయడంతో తాను బిజీగా ఉన్నానని విచారణను మరోరోజు జరపాల్సిందిగా కేసీఆర్ పోలీసులకు తెలిపారు. జూబ్లిహిల్స్ ఏసీపీ పి.వెంకటగిరికి శుక్రవారం తాను హాజరు కాలేకపోవడానికి గల కారణాలను వివరిస్తూ రెండు పేజీల లేఖ రాశారు. సెక్షన్ 160 సీఆర్పీసీ ప్రకారం మరో రోజున తనను ఎర్రవల్లిలోని నివాసంలో విచారించాలి. అంతేకాదు ఈ సెక్షన్‌లోని నిబంధనల మేరకు నాకు మీరు ముందస్తు నోటీసులు పంపించి ఆ తర్వాతే విచారించాలి. మరో విషయం 65 ఏళ్లు పైబడిన పురుషులను వారు విచారణ కోసం పోలీస్ స్టేషన్ వెళ్లనవసరం లేదు. పోలీసులే వారి ఇంటివద్దకు వెళ్లి విచారణ చేపట్టాలి. ఇకపై నాకు పంపాల్సిన నోటీసులను నేను నివసిస్తున్న ప్రాంతానికి అంటే.. ఎర్రవల్లికే పంపాలి. మాజీ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా, బాధ్యతగల పౌరుడిగా సిట్ విచారణకు పూర్తిగా సహకరిస్తాను అని కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.

## వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నంలో సిట్

(మొదటి పేజీ తరువాయి)

సిట్ నోటీసులపై ఆయన స్పందించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. ఆనాడు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదని ఆయన చెప్పారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలు లేకుండా అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడరని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎవరు భాగస్వాములో తేలాల్సి ఉందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో పారదర్శక విచారణ జరగాలని కోరారు మహేశ్ కుమార్. 500కు పైగా ఫోన్ నంబర్లను ట్యాపింగ్ చేశారనే సమాచారం ఉందని చెప్పుకొచ్చారు.

# మత్స్యగిరీంద్ర స్వామి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే



చర్చ :- మానకొండూర్శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి కళ్యాణ మహోత్సవానికి గురువారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి మంగళ శాసనాలు,ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో ఆరోగ్యకరమైన జీవనం గడపాలని, సంపదలతో, ప్రజలే కాకుండా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ స్వామి వారిని వేసుకున్నట్టు తెలిపారు. ఈ మహోత్సవానికి ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దడమే కాకుండా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించిన పాలకవర్గాన్ని ఆయన అభినందించారు. ఈ మహోత్సవంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కోరం రాజిరెడ్డి, పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, టెంపుల్ మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలసదనం, రక్తసంబంధీకుల నుండి పిల్లల దత్తత

**ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్**



చర్చ :-కరీంనగర్ బ్యూరో కరీంనగర్ బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న ఏడు సంవత్సరాల బాలికను హైదరాబాద్ కు చెందిన పిల్లల్ని దంపతులు దత్తత తీసుకున్నారు. కరీంనగర్ అర్బన్ పరిధిలోని గోపాల్ పూర్ కు చెందిన పిల్లలు లేని దంపతులు వారి సమీప బంధువుల నుండి 13 సంవత్సరాల బాబును దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా ఈ దత్తత కార్యక్రమం కలెక్టరేట్లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు, బాల సదనాల నుండి దత్తత కోరుకునేవారు జిల్లా పరిషత్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దుర్దాన పర్వీన్, సిడబ్ల్యుసి మెంబర్లు కళింగ శేఖర్, విజయ్ కుమార్, ఎల్.పి.ఓ రాజు, మిషన్ వాత్సల్య సిబ్బంది తిరుపతి, సాధినేని రమేష్, కవిత, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు.




చర్చ :- కరీంనగర్ :తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలల్లో భాగంగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగున్నాయి. కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ భవనం లో జరుగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాటు చేశామని కరీంనగర్ జిల్లా నోడల్ ఆఫీసర్ కసుగంటి మాధవర రావు గురువారం తెలిపారు. జిల్లా లో 1217 మంది ఓటు హక్కు కల్గి ఉన్నారని, శుక్రవారం పోలింగ్ ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుసుకోవాలని , టైమ్ దాటిన వారిని అనుమతించమని అన్నారు. ఓటు వేసే వారు తమ వెంట బార్ కౌన్సిల్ ఇచ్చిన ఐడి కార్డు లేదా బార్ అసోసియేషన్ ఇచ్చిన కార్డు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఓటు వేసే వారు మొబైల్ ఫోన్/కెమెరా/ట్యాబ్ ల పోలింగ్ కేంద్రంలో అనుమచించమని, ఓట్ల ప్రచారం చేసే వారు 500 మీటర్ల దూరం లో ఉండాలని, విఐపి లతో వెంట వచ్చే వారని లోనికి అనుమతించమని , ఈ ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరుగకుండా పోలీసుల బందోబస్త్ ఏర్పాటు చేశామని, ఈ ఎన్నికల్లో న్యాయ వాదులు తమ ఓటు హక్కు వినియోగించాలని నోడల్ ఆఫీసర్ తెలిపారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి...

**ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి చేపట్టారు...**





చర్చ, సత్తుపల్లి:లారీ డీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సత్తుపల్లి పట్టణం రింగ్ సెంటర్ లో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన పొదిలి నారాయణ (60) టు వీలర్ పై ఇంటింటికి గ్రామ గ్రామాన తిరుగుతూ ఫ్యాన్సీ వస్తువులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తుండగా గురువారం సత్తుపల్లి పట్టణంలో రింగ్ సెంటర్ లో లారీ ఢీకొనడంతో వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య పొదిలి లక్ష్మి, కుమారుడు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు, ఈ సంఘటనపై సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అట్టహాసంగా "గోపు" నామినేషన్





చర్చ :- మానకొండూర్:కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గురువారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. డివిజన్ ప్రజలు పార్టీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీ అలుగునూరు నుంచి ఎన్టీఆర్ విగ్రహం, కోతి రాంపూర్, కమాన్ చౌరస్తా మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయం వరకు సాగింది.ర్యాలీ ప్రారంభ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. 8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవడం ద్వారా ప్రజలు మార్పుకు నాంది పలుకాలని కోరారు. ఎమ్మెల్యేగా తాను ఈ గ్రామానికి ఎంతో చేశానని, ఇంకా చేయాల్సినవి కూడా ఉన్నాయని, ఆ పనులు పూర్తిచేసే పూచీ నాదేనన్నారు. కష్టకాలంలో వెన్నంటి ఉన్న అలుగునూరు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండే బాధ్యత తనదేనన్నారు. ఇక నుంచి ఆ బాధ్యతను మల్లన్నకు అప్పగించాలని ఆయన ప్రజలను కోరారు.ఎమ్మెల్యే సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవడం ద్వారా అలుగునూర్ ప్రజలు తమ ఐక్యతను చాటుకోవాలని కోరారు. మల్లారెడ్డి గురించి అలుగునూరు ప్రజలకు కొత్తగా తాను చెప్పాల్సింది ఏమీ లేదని, పట్టుదలతో పనులు సాధించుకోగలిగే సత్తా మల్లారెడ్డికి ఉందని పేర్కొన్నారు. మల్లారెడ్డిని గెలిపించుకుంటే గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు. ఈ ర్యాలీలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఎనిమిదవ డివిజన్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేని రమేష్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు కంది లక్ష్మీనారాయణ గౌడ్, కంది అశోక్ రెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, చిందం కిష్టయ్య తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ

**నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ**
**అభ్యర్థుల సందేహాలు హెల్ప్ డెస్క్ లో నివృత్తి చేయాలి**
**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**
**కరీంనగర్ నామినేషన్ కేంద్రాల పరిశీలన**





చర్చ :- కరీంనగర్ బ్యూరోఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ నామినేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి పరిశీలించారు.కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు సంబంధించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ వివరాలు ఆరా తీశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా డివిజన్ స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలన

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలు, హెల్ప్ డెస్క్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ద్వారా ఎన్నికల సిబ్బంది విధులను పర్యవేక్షించారు. కమాండ్ కంట్రోల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, షిఫ్టుల వారీగా 24 గంటలు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు.

చొప్పదండి నామినేషన్ కేంద్రాల పరిశీలన

చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు స్పష్టంగా వివరించాలని తెలిపారు. చొప్పదండి వార్డు స్థానాలకు అప్పటివరకు దాఖలైన నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు నామినేషన్ పత్రాలను పరిశీలించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట చొప్పదండి మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఉన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సిపిఎం అభ్యర్థి గా పాకలపాటి లక్ష్మి...






చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్గా పాకలపాటి లక్ష్మి నామినేషన్ దాఖలు సత్తుపల్లి మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ ఎన్నికల నేపథ్యంలో బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి పాకలపాటి లక్ష్మి ఈరోజు అధికారికంగా తన నామినేషన్ను దాఖలు చేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం), బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొని మద్దతు తెలిపారు. పేదలు, కార్మికులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని పాకలపాటి లక్ష్మి తెలిపారు.తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి మౌలిక సమస్యలపై పోరాడతానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో గెలిచి, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో సీపీఐ(ఎం) స్థానిక నాయకులు మాట్లాడుతూ, ప్రజాసమస్యలపై నిలబడే నిజాయితీగల అభ్యర్థిగా పాకలపాటి లక్ష్మిని ప్రజలు ఆదరిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా పూర్తి మద్దతు ప్రకటించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి, కొలికపోగు సర్వేశ్వర రావు, సిపిఎం నాయకులు రావుల రాజబాబు మోరంపూడి వెంకట్రావు, మోరంపూడి వెంకటేశ్వరావు, చావా రమేష్,సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, మల్లూరు చంద్రశేఖర్, పాకలపాటి మల్లికార్జున్, పాకలపాటి శీను,మహిళా సంఘం నాయకులు పాకలపాటీ ఝాన్సీ,బి ఆర్ఎస్ నాయకులు అమరవార కృష్ణారావు,బాబురావు ,శ్రావణ్, నాగార్జున వెంకటాచారి, భాస్కర్, రామకృష్ణ, సిపిఎం మరియు టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘాలకు బ్యాంక్ లావాదేవాలపై అవగాహన సదస్సు...

**గ్రామాలలో వి.ఎస్.ఆర్ గ్రామీణ మీడియా కళాజాత బృందం సాంస్కృతిక కార్యక్రమం.**





**చర్చ, సత్తుపల్లి:**తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో నాబార్డ్ సౌజన్యంతో సత్తుపల్లి శాఖ మేనేజర్ రమేష్ సారధ్యంలో మండల పరిధిలోని కిష్టారం, యాతాల కుంట, రేజర్ల గ్రామాలలో పొదుపు సంఘాల మహిళలకు ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వి.ఎస్.ఆర్ గ్రామీణ మీడియా కళాకారుల బృందంతో వేదికను ఏర్పాటుచేసి వినియోగదారులకు అర్థమయ్యే రీతిలో దృశ్య రూపకంగా బ్యాంకు రుణాలు, లావాదేవీలను వివరించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాఖ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ పొదుపు సంఘాలు బ్యాంకు ఖాతా నుండి జరిపే లావాదేవీలు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ పథకాలు, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎస్.బి.ఐ జనరల్ ఇన్సూరెన్స్ పథకాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఫీల్డ్ ఆఫీసర్ మారోజు తరుణ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వినియోగదారులకు అందించే గోల్డ్, క్రాఫ్, హౌసింగ్, డ్వాక్రా రుణాలపై వడ్డీ రాయితీలను వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఓటిపి లను ఇతరులకు పంపించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఇల్లందు ఎస్ హెచ్ఓ






**చర్చ, ఇల్లందు మున్సిపాలిటీ:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇల్లందు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని ఇల్లందు ఎస్ హెచ్ఓ తాటిపాముల సురేష్ తన సిబ్బంది తో పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా, సక్రమంగా జరిగేలా తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లపై సిబ్బందికి సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రం పరిసరాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాల పనితీరు,ప్రవేశ--నిష్క్రమణ మార్గాలను ఆయన స్వయంగా పరిశీలించారు.అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఎన్నికల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించా లని, అనుచరులు అధిక సంఖ్యలో రావద్దని సూచించారు.ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు మున్సిపల్ ప్రాంతంలో నిరంతర భద్రతా పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భముగా ఎస్ హెచ్ఓ తాటిపాముల సురేష్ మాట్లాడుతూ మున్సిపల్ సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఎన్నికల నిర్వహణలో సహకరించాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదుల కోసం 9381082501 నంబర్‌ను సంప్రదించాలి : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు--2026ను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన మీడియా సెల్ సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, ఎంసిఎంసి అంశాలు, ఇతర ఎన్నికల ఫిర్యాదులపై ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9381082501ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండి, అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి, సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనల మేరకు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

# చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు శిక్ష...

**రూ.4.5 లక్షల జరిమాన...**

**చర్చ, సత్తుపల్లి:**చెల్లని చెక్కు కేసులో (చెక్ బౌన్స్) ఓ వ్యక్తికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.4.5 లక్షల జరిమాన విధిస్తూ స్థానిక ఫస్ట్ క్లాస్ జ్యుడిషల్ మేజిస్ట్రేట్ బి ఎస్ ఎన్ సుమబాల గురువారం తీర్పునిచ్చారు. కల్లూరుకు చెందిన సిద్ధంశెట్టి మధుమోహన్ రావు కల్లూరు మండలం రంగం బంజర్ గ్రామానికి చెందిన పంచకర్ల శ్రీనివాసరావు కు 2013 నవంబర్ 13 న ప్రామిసరి నోట్ హామీగా రూ.4 లక్షలు అప్పు గా ఇచ్చారు. దీనికి గాను 2014 డిసెంబర్ 15 న పార్ట్ పేమెంట్ పేరుతో రూ.3 లక్షలకు పంచకర్ల శ్రీనివాసరావు ఇచ్చిన చెక్కు ను సిద్ధంశెట్టి మధుసుధన




రావు క్లైమ్ చేయగా ఆ చెక్ బౌన్స్ అవటంతో సీనియర్ న్యాయవాదులు పిన్నం జానకి రామారావు, మాయర రమేష్ ల ద్వారా సత్తుపల్లి కోర్టు లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు పంచకర్ల శ్రీనివాసరావుకు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.4.5 లక్షల జరిమానా, జరిమాన చెల్లించని పక్షంలో 1 నెల అదనపు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరీ చడంతో కేసు గెలిచిన న్యాయవాదులను పలువురు బార్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

# సింగరేణి లో ఈపీ ఆపరేటర్ల ధర్నా..

**దుమ్ము, ధూళిలో భోజనం చేయలేమని నిరసన**
**4 కిలోమీటర్లు నడక చేసిన ఈపీ ఆపరేటర్లు...**

**చర్చ, సత్తుపల్లి:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని జే.వి.ఆర్ ఓసి ఇంటర్నల్ పార్కింగ్ లో ఏర్పాటుచేసిన రెస్ట్ రూమ్ లో బుధవారం రోజు దుమ్ము ధూళి భోజనంలో కలుస్తున్నాయని తినకుండా నిరసనగా సర్ఫేస్ పార్కింగ్ లోని క్యాంటీన్ వద్దకు నాలుగు కిలోమీటర్లు నడిచారు ఈపీ ఆపరేటర్లు... తమకు క్యాంటీన్ లోనే భోజనాలు ఏర్పాటు చేయాలని ఆందోళన చేపట్టారు.లోగడ సర్ఫేస్ పార్కింగ్ పైనే ఉండటంతో ఆపరేటర్లు డంపర్లు వేసుకొని వచ్చి భోజనాలు చేస్తుండటంతో నాలుగున్నర కోట్ల రూపాయలు డీజిల్ ఖర్చు అవుతుందని భావించి ఇంటర్నల్ పార్కింగ్ ఏర్పాటు చేయించి కోల్ యార్డ్ వే బ్రిడ్జిని ఆపరేటర్ల కోసం రెస్ట్ హాల్ గా మార్చింది ..ఇంటర్నల్ పార్కింగ్ వద్ద డంపర్లను ఉంచి మూడు నెలల పాటు ఆపరేటర్లను బస్సులో మెస్ వద్దకు తీసుకువచ్చి భోజనం చేయించేవారు మేనేజ్మెంట్ వారు.. రోజూ పంపే బస్సుని పంపకుండా క్యాంటీన్ నుండి భోజనాలు రెస్ట్ హాల్ కి తీసుకువచ్చి... భోజనాలు రెస్ట్ హాల్లోనే చేయాలని చెప్పడంతో ఈపీ ఆపరేటర్లు నిరాకరించారు... కోల్ యాడ్,పార్కింగ్ యార్డ్ సమంతా బెల్ట్ ,క్రషర్ లు రెస్ట్ హాల్ చుట్టూ ఉండటంతో దుమ్ము ధూళి వస్తుండటంతో తినే ఆహారమైనా మంచిగా తినాలని ఈపీ ఆపరేటర్లు 4 కిలోమీటర్లు నడుచుకుంటూ సర్ఫేస్ పార్కింగ్ వద్ద గల క్యాంటీన్ కు వచ్చి ఆందోళనకుదిగారు...యాజమాన్యం పై నుండి ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారమే తాము చేస్తున్నామని రెస్ట్ హాల్లోనే భోజనాలు చేయాలని సూచించడంతో రెండో షిఫ్ట్ కి విధులను





బహిష్కరించారు ఈపీ ఆపరేటర్లు... తమకు హక్కు అయిన క్యాంటీన్ లోనే భోజనాలు చేస్తామని ఆ విధంగానే ఏర్పాటు చేసే వరకు పోరాడతామని సింగరేణి గేటు ముందు ధర్నా చేశారు... ఆపరేటర్లలో బిపి, షుగర్ ఉన్నవారు ఉన్నారు... బస్ లేకపోయినా మానవత్వంతో నైనా ఉన్న 8 బొలెరో లలో నైనా పైకి తీసుకు రాలేదని అన్ని సంఘాల నాయకులు సింగరేణి యాజమాన్యంపై మండిపడ్డారు...తాము కూడా సింగరేణికి ఆదాయాన్ని కల్పించేందుకే చూస్తున్నామని ... ఇప్పటికైనా యాజమాన్యం మొండివైఖరిని వదిలి కార్మికుల ఆరోగ్యాలను కాపాడేలా క్యాంటీన్లోనే భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి సింగరేణి కార్మిక సంఘాల నాయకులు, ఈపీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలకు ప్రజలే బుద్ధి చెబుతారు.. మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**కక్షపూరితంగా ఫోన్ టాపింగ్ పేరుతో వేధింపులు.. మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు**
**రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపు తథ్యం.. ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు**

**చర్చ:వైరా :**కాంగ్రెస్ మోసపూరిత హామీలకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్ సిపిఎం కైవసం చేసుకొనేందుకు ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాల కార్డును ఆయన ఆవిష్కరించారు గురువారం వైరా మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడ్డ మహాలక్ష్మి కళ్యాణ లక్ష్మి నిరుద్యోగ భృతి విద్యార్థులకు స్కూటీలు వంటి ఉత్త హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని 25 నెలల కాలంలో ఇచ్చిన 6 గ్యారంటీల్ని పక్క ఉచిత బస్సు తప్ప మిగతా హామీలు ఒకటి కూడా నెరవేర్చడం లేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ఇంటింటికి బాకీ కార్డు ఇచ్చి ప్రచార నిర్వహించాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుందని అభివృద్ధిలో శూన్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ఇప్పటికీ నిర్వహిస్తున్నారని అంతకుమించి రాష్ట్ర అభివృద్ధిలో ఏమాత్రం ముందుకు పోవడం లేదని అన్నారు అనంతరం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే తెలంగాణ లోని ప్రతి మున్సిపాలిటీ అభివృద్ధి పదంలో ఉందని అవి అభివృద్ధి పనులు





నిర్వహిస్తుందని 100 కోట్ల అభివృద్ధి నిధులతో వైరా మున్సిపాలిటీని సుందర మున్సిపాలిటీగా ఏర్పాటు చేసేందుకు కేసిఆర్ బాటలు వేశారని అన్నారు ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత కేసిఆర్ పై తిట్ల పురాణం సిగ్గుచేటని స్థాయిని మించి మాట్లాడటం తగదని అన్నారు వైరా మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు.. ఎమ్మెల్సీ తాత మసూదన్ రావు మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే టిఆర్ఎస్ అని టిఆర్ఎస్ కు సిపిఎం కు ఓటు వేసి వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ భానోత్ చంద్రావతి మంజుల మదన్ లాల్ లకావతగిరి బాబు బచ్చు విజయకుమార్ పగడాల నాగరాజు వనమా విశ్వేశ్వరరావు కట్ట కృష్ణార్జునరావ్ బాణాల వెంకటేశ్వర్లు మద్దెల రవి కామినేని శ్రీనివాసరావు కట్ట స్వరూప రాణి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు నియోజకవర్గ కార్యదర్శి భూక్య వీరభద్రం సుంకర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ తహసీల్దార్ గా వేంసూర్ ఎమ్మార్వో మాణిక్యరావు



**తొలి క్రాంతి క్యాలెండర్ ఆవిష్కరించిన వేంసూర్ తహసీల్దార్**

**చర్చ, సత్తుపల్లి:**ఖమ్మం జిల్లా ఉత్తమ తహసీల్దార్ గా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీద గా ప్రశంసా పత్రం అందుకున్న వేంసూర్ తహసీల్దార్ మాణిక్యరావు వేంసూర్ తహసీల్దార్ ను



సన్మానించిన విలేకరులు తొలి క్రాంతి దినపత్రిక విలేకర్ కృష్ణ. మరియు సత్య, చంద్రశేఖర్,ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్ మాణిక్యరావును శాల్వాతో పుష్పగుచ్చంతో అభినందించి సన్మానం చేశారు. అనంతరం తొలి క్రాంతి దినపత్రిక నూతన క్యాలెండర్ ను వేంసూర్ తహసీల్దార్ మాణిక్యరావు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ ఉత్తమ అవార్డు తీసుకోవడం మరియు విలేకరులు సన్మానించడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే పత్రికలు ప్రజలకు అధికారులకు వారిదిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బంతి రామ్ ఆర్ ఐ లు ప్రసన్నకుమార్ లక్ష్మణ్ మరియు రెవిన్యూ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గద్దెకు చేరిన సమ్మక్క తల్లి..





**- మేడారం కోయ పూజాలచే వనంలో నుంచి జనంలోకి ప్రత్యేక పూజలతో**
**- లక్షలాది భక్తులతో కిటకిటలాడుతున్న ఖని మినీ మేడారం-**



**చర్చ,గోదావరిఖని:**గోదావరిఖని సమీపాన గోదావరినది ఒడ్డున 18వ జాతర జరుపుకుంటున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు కానీ విని ఎరుగని రీతిలో మేడారం జాతరను మరిపించే రీతిలో ఏర్పాటు చేసి భక్తుల రాకకై స్వాగతిస్తుంది. ఈ 18వ జాతరకు ఒక ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. గురువారం రాత్రి సమ్మక్క తల్లి గద్దెపైకి చేరుకుంది. ఇప్పటివరకు జరిగిన 17 జాతరలు 1992 నుండి ఫెర్రీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతర ఏర్పాటయింది ఆనాటి నుండి రోజురోజుకు బలపరుస్తూ భక్తుల రద్దీ పెరుగుతూ గద్దెల నిర్మాణంలో మార్పులు చేర్పులు జరుగుతూ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ ఒక యుద్ధ ప్రాతిపదికన ప్రతి రెండేళ్లకు ఒకసారి కొనసాగిస్తూనే వస్తుంది ఇటీవల గోదావరి నీరు బ్యాక్ వాటర్ పూర్తి స్థాయిలో నిండి ఈ సమ్మక్క సారలమ్మ గద్దెలన్నీ మునిగిపోయి వంపు ప్రాంతాల గురి కావడంతో ఈ శాశ్వత నూతన నిర్మాణ పనులను చేపట్టాలని, ఆ సమవ్వసారుల తల్లులు మా రామగుండం నియోజకవర్గం రాజన్న మన అందరి ప్రియతమ నేత ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రోత్సహించి ఒక్కసారి గద్దెల నిర్మాణం పనులు చూసి ఎలాంటి ఇబ్బందులకు లేకుండా నాకు భక్తుల సౌకర్యాలు కల్పించండి అని సూచించిన ప్రకారంగా వెంటనే నాకు మక్కాన్ సింగ్ స్పందించి సింగరేణి యాజమాన్యంతో నాలుగున్నర కోట్లు ఎన్టిపిసి కార్పొరేషన్ తో మొదలకోట్లు తను స్వయంగా కోటి రూపాయలు ఖర్చు చేసి ఆ తల్లి ని 17 సార్లు కొలిచిన రీతి కంటే ఎక్కువ స్థాయిలో భక్తులకు సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించుకొని మూడున్నర మాసాలు జాతర కమిటీతో సంబంధిత పరిశ్రమల యాజమాన్తో చర్చించి అవిరామ కృషిచేస్తూ 24 గంటలు తాను నిద్రపోకుండా తన అనుచరులను కూడా నిద్రపోనివ్వకుండా సంబంధిత సమస్యలను అలసిపోకుండా పనులు చేయించి ఈనాడు ఉత్తర తెలంగాణ జిల్లాలలోని గోదావరినది ఒడ్డున సమ్మక్క సారలమ్మ జాతర మినీ మేడారంలో వెల్లి విరిసిందని చెప్పుకోవడం హర్షినియం. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఈవో కాంతారెడ్డి, పూజా కమిటీ మోక్క రాజయ్య, ముడారి రామచందర్, మురారి నగేష్, గుండబోయిన వెంకన్న, గుండబోయిన భూమయ్య, సమ్మక్క సారలమ్మ, పిఆర్ఓ పారుపల్లి రాజలింగం, అధిక సంఖ్యలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో 36వ డివిజన్ నుండి నామినేషన్ వేసిన కల్వల శిరీష సంజీవ్



**చర్చ,గోదావరిఖని:**రామగుండం కార్పొరేషన్ 36వ డివిజన్ నుండి మాజీ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం స్థానిక గాంధీనగర్ లోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో రిటర్నింగ్ ఆఫీసర్ కు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో డివిజన్ లో గెలిచి కార్పొరేటర్ గా సమస్య ఉంది అంటే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తూ ఏలాంటి హంగు ఆర్భాటం లేకుండా, గెలిచే ముందు ఏలా ఉన్నాడో ఇప్పుడు అలాగే ఉంటూ ప్రజలతో మమేకమై ఉన్నానాన్నారు. మళ్ళీ అవకాశం ఇస్తే ప్రజల్లోనే ఉంటూ డివిజన్ అభివృద్ధిలో ముందుకు తీసుకువెళతాను అంటూ ప్రజల్లోకి వెళుతున్నాడు. ఇప్పటికీ డివిజన్ గాంధీనగర్, జై భీమ్ నగర్, బస్టాండ్ కాలనీ, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, 14 ఫైనాన్స్ నిధులు, సీఎస్ఆర్ నిధులతో డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లు, సీసీ రోడ్ లు వేయించారు, డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడం, విధి లైట్లు, నాలాలలో ప్రతి ఎండాకాలం సిల్ట్ తీపియడం, కరోనా సమయంలో కూడా డివిజన్ లో అందరికి స్పందించానని తెలిపారు. తనకు డివిజన్ ప్రజలు కుటుంబంలాంటివారని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండడమే తన జీవన విధానమని అన్నారు. మాటలకే పరిమితం కాకుండా చూపించే సేవే తన రాజకీయ పునాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ వ్యక్తిగతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో తనకంటూ గుర్తింపును తెచ్చుకున్నారని తెలిపారు. డివిజన్లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడం, పేదల సమస్యలపై తక్షణ స్పందన తన ప్రధాన ప్రాధాన్యాలని ఆయన స్పష్టం చేశారు. డివిజన్లో ఏ సమస్య తలెత్తినా ప్రజల దగ్గరకే వెళ్లి సమస్యను విని, పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని అన్నారు.

# 10వ డివిజన్ నుండి నామినేషన్ వేసిన ఉల్లంగుల రమేష్



**చర్చ,గోదావరిఖని:**రామగుండం కార్పొరేషన్ 10వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాలతో ఉల్లంగుల రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం స్థానిక గాంధీనగర్ లోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో రిటర్నింగ్ ఆఫీసర్ కు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడం, విధి లైట్లు, నాలాలలో ప్రతి ఎండాకాలం సిల్ట్ తీపియడం, కరోనా సమయంలో కూడా డివిజన్ లో అందరికి స్పందించానని తెలిపారు. తనకు డివిజన్ ప్రజలు కుటుంబంలాంటివారని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండడమే తన జీవన విధానమని అన్నారు. మాటలకే పరిమితం కాకుండా చూపించే సేవే తన రాజకీయ పునాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ వ్యక్తిగతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో తనకంటూ గుర్తింపును తెచ్చుకున్నానని తెలిపారు. డివిజన్లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడం, పేదల సమస్యలపై తక్షణ స్పందన తన ప్రధాన ప్రాధాన్యతని ఆయన స్పష్టం చేశారు. డివిజన్లో ఏ సమస్య తలెత్తినా ప్రజల దగ్గరకే వెళ్లి సమస్యను విని, పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని అన్నారు. తనకు ఒక్క అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# 38వ డివిజన్ నుండి నామినేషన్ వేసిన నెలకంటి రాము



**చర్చ,గోదావరిఖని:**రామగుండం కార్పొరేషన్ 38వ డివిజన్ అభ్యర్థిగా నెలకంటి రాము గురువారం నామినేషన్ దాఖలు చేశారు. హనుమాన్ నగర్, అంబేద్కర్ నగర్, వినోబా నగర్, మల్లికార్జున్ నగర్ ఏరియాలలోని డివిజన్ ప్రజలతో కలిసి భారీ ర్యాలీతో వచ్చి ఆర్జీ వన్ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, డివిజన్ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహ చారి, వెంకటస్వామి, సంపత్, నవీన్, ప్రకాష్, లింగయ్య, బొంతల వెంకటేష్, సునీల్, అభిషేక్, నారాయణ, సింహాచలం లక్ష్మణ్, గంగారావు, రాములు, కోనయ్య, రాజయ్య, పోశెట్టి, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 35వ డివిజన్ లో సీపీఎం పార్టీ నామినేషన్



**చర్చ,గోదావరిఖని:** రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ లో 35వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా సీపీఎం పార్టీ అభ్యర్థి అనుమల మహేశ్వరి తన నామినేషన్ ను దాఖలు చేశారు. సీపీఎం పార్టీ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ వై.యాకయ్య, పార్టీ బి.ఫామ్ అందజేశారు. పార్టీ నాయకులు వేల్పుల కుమారస్వామి, తుమ్మల రాజారెడ్డి, మెండే శ్రీనివాస్, మెదరి సారయ్య సమక్షంలో నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా సిపిఎం నేత వై.యాకయ్య మాట్లాడుతూ. అనుమల మహేశ్వరి చిన్నతనంలోనే వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితురాలై తన జీవితాన్ని సీపీఎం పార్టీకి అంకితం చేసిన వ్యక్తిగా రామగుండంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు చేసిందని పేర్కొన్నారు. మహిళ సంఘం రాష్ట్ర నాయకురాలుగా , సీపీఎం పార్టీ పెద్దపల్లి జిల్లా సెక్రెటరియట్ మెంబర్ గా జిల్లా లో అనేక ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసినట్లు పేర్కొన్నారు. వ్యక్తి గోదావరి ఖని పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదల కోసం సీపీఎం పార్టీ గా రాజీలేని లేని పోరాటం చేసి అనేకమందికి గుడిసెలు వేయించి పట్టాలు ఇప్పించారని గుర్తు చేశారు. 35వ డివిజన్ ప్రజలు ఆదరించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మనోజ్,భాగ్యలక్ష్మి, వనిత, సాయి,ప్రవీణ్,ప్రసాద్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

## పరుగేత్తాడు..ప్రాణం నిలిపాడు

**మున్సిపల్ ఉద్యోగి తెగింపుతో నిలిచిన పసివాడి ప్రాణం**





**చర్చ, జగిత్యాల :** ఎన్నికల విధుల్లోకి చేరే ముందే ఆఫీస్ కు చేరిన మున్సిపల్ ఉద్యోగి టి తాగేందుకు శ్రీరామ చౌరస్తా కు పోతున్నాడు. అదే సమయంలో అక్కడ ఆటో ను డికొన్న యాక్టీవా వాహనం క్రిందపడింది. దానిపై ఓ అబ్బాయి, యువతి తోపాటు ఓ ఐదెండ్లకు పైబడిన ఓ చిన్న బాబు క్రింద పడిపోగా రోడ్డు మధ్యలో ఉన్న సెంట్రల్ పోల్ సిమెంట్ దిమ్మ కు ఆ బాబు తల తగిలి కండ్లు తెలేషాడు. అప్పుడే అక్కడికి చేరుకొన్న మున్సిపల్ ఉద్యోగి రాజేష్ పసివాడి పరిస్థితిని గుర్తించి రెండు చేతుల్లో పిల్లాడిని ఎత్తుకొని పరుగెత్తుకుంటూ సివిల్ ఆసుపత్రి కి చేరుకొన్నాడు. తల్లి, మామ తేరుకునే లోగానే పసివాడిని ప్రభుత్వ ఆసుపత్రి కి చేర్చగా అక్కడి వైద్యులు పిల్లవాడి పరిస్థితి ని గుర్తించిన వెంటనే సి. పి. ఆర్ చేయగా పసివాడి ప్రాణం నిలిచింది. బోరున విలపిస్తూ ఆసుపత్రి కి వెళ్లిన తల్లికి కొడుకు తేరుకొని ఏడుస్తూ కనిపించడంతో అందరు ఊపిరి పీల్చుకొన్నారు. నాకెందుకు అని ఆలోచించే నేటి తరుణంలో మున్సిపల్ ఉద్యోగి రాజేష్ చేసిన మేలును సంఘటన స్థలంలో, ఆసుపత్రి లో పలువురు అభినందించారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు



**చర్చ బెల్లంపల్లి :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల పరిశీలకుడు గంగాధర్,జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రయ్యలు సందర్శించారు. నామినేషన్లు జరుగుతున్న తీరును చేసిన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే వారికి తగు సౌకర్యాలు కల్పించాలని, నామినేషన్ కేంద్రం వద్ద ఎన్నికల నియమావళి పూర్తి స్థాయిలో అమలు ఉండే విధంగా చూడాలని కమిషనర్ ను వారు ఆదేశించారు.

## సుజాతనగర్‌లో స్టాటిక్ సర్వైలెన్స్ టీం ఏర్పాటు-

**ఎస్ హెచ్ఓ రమాదేవి**
**- కార్పొరేషన్ ఎన్నికల కోడ్ అమలు**






**చర్చ,సుజాతనగర్:**రాబోయే కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో సుజాతనగర్ పరిధిలోని దేగలమడుగు గ్రామ శివారులో స్టాటిక్ సర్వైలెన్స్ టీం (SST) ను ఏర్పాటు చేసినట్లు సుజాతనగర్ ఎస్‌హెచ్ఓ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనలకు అవకాశం ఇవ్వకుండా సహకరించాలని పోలీసు శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.ఇట్టి స్టాటిక్ సర్వైలెన్స్ టీంను గురువారం చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు సందర్శించి, విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు, మార్గదర్శకాలు అందించారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో హెల్ప్‌డెస్క్...




**చర్చ,గోదావరిఖని:**ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల సందేహాలు నివృత్తి చేయుటకు రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈ క్రింది అధికారులు మరియు సిబ్బందితో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.
1. శ్రీ కె. శ్రీనివాస్, టి.ఓ.టి. -- 9440493153
2. శ్రీ జె. శ్రీనివాస్, టి.ఓ.టి. సపోర్ట్ -- 9849550504
3. శ్రీ ఎస్. అరుణ్ దీప్, అర్బన్ ప్లానర్ -- 8019446108
4. శ్రీ సి.హెచ్. స్వరూప్ చంద్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (రిజర్వ్) -- 9440051625
5. శ్రీ కె. సంతోష్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (రిజర్వ్) -- 9490220656

# 31 నుండి ఫిబ్రవరి 2 వరకు సిఎం కప్ క్రీడా పోటీలు

**- రామగుండం ఎం.ఈ.ఓ జింక మల్లేశం**



**చర్చ,రామగుండం:**రామగుండం కార్పొరేషన్ స్థాయి సీఎం కప్ క్రీడ పోటీలను గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో నిర్వహించ నున్నట్లు మండల విద్యాధికారి జింక మల్లేశం తెలిపారు. జనవరి 31 న శనివారం బాలికలు, మహిళలు కబడ్డీ, కోకో, వాలీబాల్,అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నామని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరి 2న సోమవారం బాలురు పురుషులకు కబడ్డీ, కోకో, వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడునని అయన తెలిపారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను నియోజకవర్గం స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడలో పాల్గొనేవారు తప్పక సీఎం కప్ రిజిస్ట్రేషన్ ఫారం ఆధార్ కార్డు జిరాక్స్ తమ వెంట తీసుకు రావాలని ఆయన కోరారు రిజిస్ట్రేషన్ చేయనివారు పోటీలో పాల్గొనుటకు అనుమతి లేదు అనే విషయాన్ని గమనించగలరని అయన స్పష్టం చేశారు. వివరాలకై క్లస్టర్ ఇంచార్జ్ ఎం రమాదేవి ఫిజికల్ డైరెక్టర్ ని సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ మొబైల్ నెంబర్ 9491480393లో సంప్రదించాలని అయన కోరారు.

# నామినేషన్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు..



**చర్చ,గోదావరిఖని::** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ జాయింట్ డైరెక్టర్ కె.పద్మజా రాణి, జిల్లా ఆడిట్ అధికారి బి.సుజాత గురువారం రామగుండం లో పర్యటించి పలు నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. వీరి వెంట నగర పాలక సంస్థ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు ఉన్నారు.

# సత్తుపల్లి 8వ వార్డు తెలుగుదేశం అభ్యర్థిగా వినుకొండ రమేష్...



**చర్చ, సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీ ఎనిమిదో వార్డు టిడిపి అభ్యర్థిగా సత్తుపల్లి పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు వినుకొండ రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదో వార్డు ప్రజలు ఆశీర్వదించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 1592 కేజీల నిషేధిత గంజాయి దహనం



**- 7 కోట్ల 96 లక్షల రూపాయల విలువ చేసే నిషేధిత గంజాయిన దహనం**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**జిల్లాలోని 08 పోలీస్ స్టేషన్లలో నమోదైన 13 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 1592 కేజిల నిషేధిత గంజాయిని బుధవారం మరియు గురువారం రెండు రోజుల పాటు తల్లాడ మండలం గోపాలపేట లోని బయో డిస్పోజల్ ప్లాంట్ పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 7 కోట్ల 96 లక్షల రూపాయలు ఉంటుంది.జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలతో సభ్యులైన పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని ఈ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది. ఎన్డీపీఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని ఎస్పీ తెలియజేసారు.కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని, ఈ విధంగా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం



**చర్చ:- హుస్నాబాద్ :**పట్టణంలో మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తాం.బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గీతా మూర్తి. హుస్నాబాద్ పట్టణంలోని బీజేపీ పార్టీ ఎన్నికల కార్యాలయంలో బిజెపి హుస్నాబాద్ మున్సిపల్ 20 వార్డుల ఆశావాహ అభ్యర్థుల పరిశీలన ప్రక్రియ చేశారు. అనంతరం బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గీతామూర్తి హాజరై మాట్లాడుతూ దేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని, పట్టణాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం సహాకారంతో జరుగుతుందని, హుస్నాబాద్ పట్టణ ప్రజలు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఆదరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నయవంచనకు గురి చేసిందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఈ మునిసిపల్ ఎన్నికలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ ఢీలా పడిందని, ఆ పార్టీని పరిగణలోకి తీసుకోకూడదని చెప్పారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహాకారంతో హుస్నాబాద్ పట్టణాన్ని మోడల్ టౌన్ గా తీర్చిదిద్దామని తెలిపారు.హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రభారీ విజయ్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో బిజెపి కి సానుకూల వాతావరణం ఉందని, గత రెండు రోజులుగా దరఖాస్తులు ఆహ్వానిస్తే, విద్యావంతులు, యువత, పెద్ద ఎత్తున పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ హుస్నాబాద్ గడ్డపై జెండా ఎగరవేస్తామన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో అభివృద్ధి కుంటు పడిందని, పట్టణాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం సహాకారంతో జరుగుతుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహాకారంతో హుస్నాబాద్ పట్టణానికి భారీ నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొమ్మ గాని సతీష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి పృథ్వీరాజ్, హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి గాదాసు రాంప్రసాద్, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, బీజేపీ నాయకురాలు లకావత్ శారద, నాయకులు ఇల్లందుల తిరుపతి , మల్లం ప్రశాంత్, ఎర్రబెల్లి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కు నిధుల మంజూరు



**చర్చ:- హుస్నాబాద్:**హుస్నాబాద్ మార్కెట్ యార్డులో అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 8 కోట్ల 5 లక్షల 50 వేల రూపాయలు పరిపాలన అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ లో గోడౌన్ లు ,కవర్డ్ షెడ్డులు ,మార్కెట్ లోతట్టు ప్రాంతాల్లో ఉపరితల సీసీ పనుల కోసం 3 కోట్ల 35 లక్షలు, మిగిలిన కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం 25 లక్షలు, విద్యుదీకరణకు 26 లక్షలు, డ్రైనేజీ వెంబడి గల కాంపౌండ్ వాల్, ఇంటర్నల్ బాక్స్ డ్రైన్ వెంబడి ఓపెన్ డ్రెయిన్ నిర్మాణానికి 4 కోట్లు,గోడౌన్ లకు షెడ్డులు , పీవీసి గట్టర్లు, డౌన్ స్పౌట్ లను కవర్ చేయడానికి ఎంఎస్ గట్టర్లను అందించడానికి 19 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో మార్కెట్ యార్డు అభివృద్ధికికి భారీగా నిధులు కేటాయించడం పట్ల రైతులు ,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గం హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.హుస్నాబాద్ మార్కెట్ యార్డు కి నిధులు 8 కోట్ల 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, డైరెక్టర్లు తణుకు ఆంజనేయులు, మడప యాదవరెడ్డి,ఖుతుబుద్దీన్, కరంటోతు రవి, బాలయ్య,బొంగోని శ్రీనివాస్, తేరాల మారుతి, ఓరుగంటి భారతి, మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు

**సిద్దిపేట జిల్లా చర్చ:- హుస్నాబాద్:**హుస్నాబాద్ మున్సిపాలిటీ మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా నామినేషన్ వేసిన వారి వివరాలు గోనెల మధుకర్ - 12 వ వార్డ్ - BRS మంజుల చిత్తారి -15 వ వార్డ్ - BRS వైద్యం కిరణ్ ప్రసాద్ - 16 వ వార్డ్ - కాంగ్రెస్ పచ్చిమట్ల రవీందర్ - 11వ వార్డు - B.S.P. రాజ్ కుమార్ అబ్బరబోయిన- 5 వ వార్డ్ - BJP భూక్య లక్ష్మణ్ సింగ్ 6వ వార్డ్ - BRS కూతాటి స్వప్న - 1 వ వార్డ్ - BRS బూరుగు లత - 02 వ వార్డ్ - కాంగ్రెస్ తోట స్వరూప - 1 వ వార్డ్ - BRS బూర వెంకన్న - 4 వ వార్డ్ - BRS పి.సంపత్ కుమార్ -11 వ వార్డ్ - BRS పి.వర ప్రసాద్ - 11 వ వార్డ్ - కాంగ్రెస్ మేకల వికాస్ యాదవ్ - 20 వ వార్డ్ - BRS బండి పుష్ప - 19 వ వార్డ్ -BRS భాషవేని లక్ష్మి - 1 వ వార్డ్ - ఇండిపెండెంట్ గడిపె శోభ - 10 వ వార్డ్ - ఇండిపెండెంట్ ఐలేని అనిత - 18 వ వార్డ్ -



కాంగ్రెస్ లక్కిరెడ్డి తిరుమల - 3 వ వార్డ్ - BJP గందె చిరంజీవి - 13 వ వార్డ్ - BRS బత్తుల శంకర్ బాబు - 9 వ వార్డ్ - BJP రజిత కొండ -3 వ వార్డ్ - కాంగ్రెస్ . రాజు బొలిశెట్టి-5 వ వార్డ్ - కాంగ్రెస్ . చిత్తారి పద్మ 7వ వార్డ్ కాంగ్రెస్ సావుల మంజుల 10వ వార్డ్ కాంగ్రెస్ నెమలికొండ లత 8వ వార్డు BRS. వేల్పుల కళ్యాణి 8 వ వార్డ్ BJP

# ఉప ఎన్నికకు నేనేమీ భయపడను
# స్పీకర్ నోటీసుల వేళ దానం కీలక కామెంట్స్

**సికింద్రాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం కీలక దశకు చేరుకుంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ఎమ్మె ల్యేల అనర్హత వేటుపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణను వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మీడియా ముందుకు వచ్చి తన వాదనను వినిపించారు. స్పీకర్ కార్యాలయం నుంచి అందిన నోటీసులకు తన లీగల్ టీమ్ ఇప్పటికే అఫిడవిట్ రూపంలో వివరణ ఇచ్చిందని.. తనపై వస్తున్న అనర్హత ఆరోపణలను కొట్టివేయాలని కోరినట్లు ఆయన స్పష్టం చేశారు. అయితే తనను వ్యక్తిగతంగా హాజరుకావాలని స్పీకర్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ఆదేశాలు రాలేదని.. ఒకవేళ పిలిస్తే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని దానం స్పష్టం చేశారు.స్పీకర్‌కు సమర్పించిన వివరణలో దానం నాగేందర్ తనపై ఉన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాను బీఆర్ఎస్ పార్టీకి ఎన్నడూ రాజీనామా చేయలేదని, ఇప్పటికీ సాంకేతికంగా ఆ పార్టీ సభ్యుడినేనని తెలిపారు. 2024 మార్చిలో తాను కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరైన మాట వాస్తవమేనని అంగీకరిస్తూనే.. అది కేవలం వ్యక్తిగత హోదాలో మాత్రమేనని, దానిని పార్టీ మార్పిడిగా పరిగణించలేమని ఆయన



సమర్థించుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ కూడా తనను సస్పెండ్ చేయలేదని గుర్తు చేస్తూ.. కేవలం మీడియా కథనాల ఆధారంగా తనపై అనర్హత వేటు వేయాలని కోరడం సరికాదని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తాను ఉప ఎన్నికలకు భయపడబోనని.. ఏ నిర్ణయానికైనా సిద్ధమేనని కీలక కామెంట్స్ చేశారు.ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో జరుగుతున్న జాప్యంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేస్తూ.. త్వరగా నిర్ణయం తీసుకో కపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇప్పటికే 10 మంది ఎమ్మెల్యేలలో ఏడుగురికి క్లీన్ చిట్ ఇచ్చారు. వారు పార్టీ మారినట్లు సరైన ఆధారాలు లేవని పేర్కొంటూ వారిపై పిటిషన్లను కొట్టేశారు. అయితే దానం నాగేందర్ కాంగ్రెస్ తరపున సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసిన రికార్డులు ఉండటంతో.. ఆయన విషయంలో స్పీకర్ ఎలాంటి తీర్పునిస్తారనేది చర్చనీయాంశంగా మారింది.ఈ నెల 30న ఉదయం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దానం నాగేందర్ పిటిషన్‌పై తుది విచారణ చేపట్టనున్నారు. ఈ విచారణకు హాజరుకావాలని దానంతో పాటు ఫిర్యాదుదారులు కౌశిక్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డిలకు కూడా నోటీసులు అందాయి. మిగిలిన ఎమ్మెల్యేల విషయంలో పిటిషన్లు వీగిపోయినప్పటికీ.. దానం నాగేందర్, కడియం శ్రీహరిల వ్యవహారం ఇంకా పెండింగ్‌లో ఉంది. సుప్రీంకోర్టు నిర్దేశించిన గడువు సమీపిస్తున్న తరుణం లో.. ఈ నెల 30న వెలువడబోయే స్పీకర్ నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసే అవకాశం ఉంది.

# వారికి జీహెచ్ఎంసీ హెచ్చరికలు ఫిబ్రవరి 28 వరకే
# ఛాన్స్ ఆతర్వాత భారీగా జరిమానా, నోటీసులు

**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కీలక ప్రకటన చేసింది. నగరంలో సుమారు లక్ష మందికి పైగా భవన యజమానులకు హెచ్చరికలు జారీ చేసింది. వీరంతా చాలా ఏళ్లుగా తమ ఆస్తుల విలువను తక్కువగా చూపించి, దాదాపు రూ.100 కోట్లకు పైగా ఆస్తి పన్ను ఎగవేసినట్లు జీహెచ్ఎంసీ గుర్తించింది. ఆగస్టు 2024 నుంచి డిసెంబర్ 2025 వరకు జరిగిన ఒక -ఆధారిత సర్వేలో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సర్వేలో డ్రోన్ చిత్రాలు, హై-రిజల్యూషన్ మ్యాపింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించారు. ఈ సర్వేలో ఆరు లక్షలకు పైగా ఆస్తులను పరిశీలించినట్లు అధికారులు ప్రకటించారు. వీరంతా సుమారు రూ. 100 కోట్లకు పైగా ఆస్తి పన్ను ఎగవేసినట్లు వెల్లడించారు.అలాంటి వారికి జీహెచ్ఎంసీ కీలక హెచ్చరిక జారీ చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆస్తిపన్ను ఎగవేతదారులు, తప్పుడు సమాచారంతో తక్కువ పన్ను కడుతున్న వారిపై బల్దియా దృష్టి సారించింది. వారికి పన్ను సవరించుకునే అవకాశాన్ని కల్పించేందుకు జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వారికి ఫిబ్రవరి నెలాఖరు వరకు అవకాశం కల్పించారు.మార్చి 1 నుంచి పన్ను సవరించుకోని వారిని




గుర్తించి భారీ జరిమానాలు విధించాలని ఉన్నతాధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అలాంటి వారికి ఇంటికి వచ్చి నోటీసులు ఇస్తారని తెలిపారు. కనుక తప్పుడు లెక్కలు చూపుతున్న వారు, ఆస్తి పన్ను ఎగవేతదారులు అక్కడి వరకు తెచ్చుకోవద్దని.. యజమానులే ఆస్తి పన్నును సవరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.జీహెచ్ఎంసీ పరిధిలో చాలా మంది భవన యజమానులు అనుమతి పొందిన విస్తీర్ణం కంటే అదనంగా వినియోగిస్తున్నారు. కొందరు తక్కువ విస్తీర్ణం చూపి.. తక్కువ డబ్బులు చెల్లిస్తున్నారు. మరికొందరు బిల్ కలెక్టర్ల ప్రోత్సాహంతో తక్కువ పన్నును కడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా కమర్షియల్ విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా ట్రేడ్ లైసెన్స్ చార్జీలను తక్కువగా రికార్డుల్లోకి ఎక్కించి అతి తక్కువ ఫీజును చెల్లిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే అధికారులు ఇంటికి వచ్చి నోటీసులు ఇచ్చే వరకు వేచి చూడకుండా యజమానులే స్వచ్ఛందంగా తమ ఆస్తి వివరాలను సవరించుకోవాలని, ఈ మేరకు జీహెచ్ఎంసీ ఆన్‌లైన్ పోర్టల్‌లోకి వెళ్లి 'సెల్ఫ్ అసెస్‌మెంట్' ఆప్షన్ ద్వారా సక్రమంగా ఆస్తిపన్నును చెల్లించేలా అధికారులు సూచిస్తున్నారు. గడువులోగా ఆస్తి పన్ను చెల్లింపు సక్రమంగా నిర్వహించకపోతే.. ఆ తర్వాత జీహెచ్ఎంసీ కఠిన చర్యలు తీసుకుంటుందని, భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తుందని తెలిపారు.

# ఆ జిల్లా కలెక్టర్ షాకింగ్ నిర్ణయం పాఠశాల హెడ్మాస్టార్ సస్పెండ్


**ఆర్మూర్ :** మున్సిపల్ ఎన్నికల విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యం ప్రదర్శించిన ఆర్మూర్ జెడ్పీ మహిళా హైస్కూల్ ప్రధానోపాధ్యా యురాలు వనజా రెడ్డిపై వేటు పడింది. ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైనందుకు గాను ఆమెను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వనజా రెడ్డికి ఆర్మూర్‌లోని 4, 5, 6 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా బాధ్యతలు అప్పగించారు.ఎన్నికల వంటి అత్యంత కీలకమైన సమయంలో అధికారుల అనుమతి తీసుకోకుండా ఆమె విధులకు రాలేదు. ఈ విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారి, ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్రంగా పరిగణించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ.. వనజా రెడ్డిని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆమెపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు.మరోవైపు.. బాన్సువాడలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఇన్‌ఛార్జ్ కలెక్టర్



స్వయంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నామినేషన్లు సమర్పించవచ్చు. పోటీ చేసే అభ్యర్థి సదరు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా ఓటరుగా ఉంటే సరిపోతుంది. అభ్యర్థిని ప్రతిపాదించే వారు మాత్రం కచ్చితంగా అదే వార్డు లేదా డివిజన్‌కు చెందిన ఓటరై ఉండాలి.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కమిషనర్లను ఆదేశించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్లు ఈ పర్యవేక్షణలో పాల్గొన్నారు. ఎన్నికల విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వనజా రెడ్డిపై తీసుకున్న తరహాలోనే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

# మేడారంలో మరో కీలక ఘట్టం పలువురు ప్రముఖులు రాక

**ములుగు, జనవరి 29:** ఆసియాలోనే అతి పెద్ద జాతరైన మేడారంలో వరుసగా కీలక ఘట్టాలు చోటు చేసుకుంటున్నాయి. సారలమ్మ బుధవారం గద్దెపైకి చేరుకోగా.. నేడు సమ్మక్క గద్దెనెక్కనున్నారు. ఇందుకోసం చిలకలగుట్ట నుంచి సమ్మక్క గద్దెపైకి రానున్నారు. ఈ నేపథ్యంలో భక్తజనం పులకించనుంది. సమ్మక్క రాకతో ఈ జాతర పరిపూర్ణం కానుంది. గురువారం అర్ధరాత్రి నుంచి వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకోనున్నారు. మరోవైపు ఇప్పటికే ఈ జాతర సందర్భంగా మేడారం భక్తులతో కిక్కిరిసిపోయింది. పలువురు ప్రముఖులు..జాతర సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. గురువారం మేడారం విచ్చేయనున్నారు. మధ్యాహ్నం 2:00 గంటలకు ఆయన హెలికాప్టర్ ద్వారా అక్కడికి చేరుకోనున్నారు. ఈ జాతర ఏర్పాట్లు, భక్తుల కోసం సౌకర్యాలను ఆయన పరిశీలిస్తారు. అనంతరం వనదేవతలను డిప్యూటీ సీఎం భట్టి దర్శించుకుని.. మొక్కు



లు చెల్లిస్తారు. అలాగే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సైతం నేడు మేడారంలో వనదేవతలను దర్శించుకోనున్నా రు.ఈ నేపథ్యంలో మేడారంలో భారీగా పోలీసులు మోహరించారు. ఇక రాష్ట్ర రెవెన్యు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.. జాతర ఏర్పాట్లను స్వయంగా బైక్ నడుపుతూ పరిశీలించారు. జనవరి 28న ప్రారంభమైన ఈ జాతర.. 31న ముగియనుంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుపుకునే ఈ జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది మేడారం తరలిరానున్నారు.వనదేవత సమ్మక్క.. గురువారం గద్దెపైకి రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఏర్పాట్లపై జిల్లాకు చెందిన మంత్రి సీతక్క ఇప్పటికే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

# కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమీలేదు ఫోన్ ట్యాపింగ్‌పై బీజేపీ ఎంపీ

**న్యూఢిల్లీ, జనవరి 29:** తెలంగాణ రాష్ట్రంలో స్కామ్‌లు వేగంగా పరిగెడుతున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చారని.. కానీ అమలు కావడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచినా, వైఫల్యాలను మెరుగుపరచడా నికి కాలయాపన చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కుంభకోణాలు, అవినీతి, మంత్రుల మధ్య గొడవలు రోజువారీ వార్తలుగా మారాయని లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్రం స్కామ్‌లకు పరిశోధన కేంద్రంగా మారిందని ఆయన అన్నారు.కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై స్పందిస్తూ.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని రోజువారీ టీవీ సీరియల్‌గా మార్చారని, రోజుకో పేరును ప్రస్తావిస్తూ సిట్ పేరిట కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ సాధించలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులను శిక్షించిన పాపాన పోలేదని ఎంపీ విమర్శించారు. తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందనే అనే



భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి గేమ్ ఆడుతున్నాయని ఎంపీ ఆరోపించారు. మున్సిపాలిటీలలో కనీస సదుపాయాలు కల్పించడం లేదన్నారు. 106 మున్సిపాలిటీల అభివృద్ధికి ఎన్ని కోట్లు ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం స్మార్ట్ సిటీ, పట్టణాల అభివృద్ధి కోసం పని చేస్తోందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు. బీజేపీకి ఓటు వేస్తేనే ప్రోగ్రెస్ జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఒక వర్గాన్ని సంతోషపరచడం కోసమే పని చేస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ.. ఓ ఫెయిల్యూర్ నాయకుడు అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు.

# ఖైరతాబాద్ ప్రజలే నా బలం
# పదవుల కోసం వెళ్లలేదు



**హైదరాబాద్, జనవరి 29:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈనెల 30న విచారణ జరపాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు.. పిటిషనర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో దానం మాట్లాడుతూ.. పదవుల కోసం తాను ఎక్కడికీ వెళ్లలేదని, విస్మరించారు కాబట్టే వదలాల్సి వచ్చిందని వివరించారు.'నేను ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలు నాకు సహకరిస్తారు. ప్రజలపై ఆధారపడే నా నిర్ణయాలు ఉంటాయి. ప్రజల ఆశీర్వాదంతోనే ఆరుసార్లు గెలిచాను. ఖైరతాబాద్ ప్రజలే నాకు బలం. సేవ చేయాలనే ఉద్దేశం తప్ప పదవుల కోసం నేనెప్పుడూ ఆలోచించలేదు. ఎంతవరకు అయితే అంతవరకు ఫైట్ చేస్తాను' అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.స్పీకర్ నోటీసులు తనకు అందలేదని.. పిటిషనర్‌కు నోటీసులు అంది ఉండవచ్చన్నారు దానం. ఉన్న విషయాలను జస్టిఫై చేసుకోవడానికి లీగల్ అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. స్పీకర్ ఏం అడుగుతారో దానికి సమాధానం చెబుతానని, ఆ ప్రశ్నల ఆధారంగా తన సమాధానాలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# విమానయానానికి భవిష్యత్ భేష్

**హైదరాబాద్ :** భారత్‌లో విమానయానానికి మంచి భవిష్యత్ ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. వింగ్స్ ఇండియా 2026 ఏవియేషన్ సమ్మిట్‌ను ప్రారంభించిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. విమాన విడిభాగాలు, ఉత్పత్తుల ఎగుమతుల్లోనూ మన కంపెనీలు సత్తా





చాటాలని కోరారు. ఇందుకు అనువైన సానుకూల పరిస్థితులు కల్పించేందుకు ప్రభుత్వ పరం గా అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ విషయంలో ప్రధాన అంతర్జాతీయ కేంద్రంగా ఎదిగే సత్తా మన దేశానికి ఉందన్నారు.వేగంగా అభివృద్ధి: ప్రస్తుతం మన వైమానిక రంగంలో ఉన్నంత వృద్ధి రేటు మరే దేశంలోనూ లేదని రామ్మోహన్ నాయుడు చెప్పారు. పెరుగుతున్న ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని దేశీయ విమానయాన కంపెనీలు ఇప్పటికే 1,500కు పైగా విమానాలకు బోయింగ్, ఎయిర్‌బస్, ఎంబ్రాయర్ కంపెనీలకు ఆర్డర్ పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దీంతో దేశీయంగా వైమానిక ఉత్పత్తుల తయారీకి మరింత ప్రోత్సాహం లభించనుందన్నారు. బోయింగ్, ఎయిర్‌బస్ కంపెనీలు ఇప్పటికే మన దేశం నుంచి ఏటా 200 కోట్ల డాలర్ల (సుమారు రూ.18,300 కోట్లు) విలువైన విమాన విడిభాగాలను దిగుమతి చేసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో
# భారీ ఎదురుకాల్పులు



**ఛత్తీస్‌గఢ్-తెలంగాణ :** సరిహద్దు ప్రాంతంలో గురువారం ఉదయం ఒక్కసారిగా తుపాకుల మోత మోగింది. బీజాపూర్ జిల్లాలోని పామెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య తీవ్రస్థాయిలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనతో సరిహద్దు గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు, భద్రతా బలగాలు అక్కడ గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. ఈ పోరులో పలువురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే, మృతుల సంఖ్యపై అధికారికంగా ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.కాల్పులు జరిగిన ప్రదేశం నుండి భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను, మావోయిస్టుల సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతమంతా పోలీసుల ఆధీనంలో ఉంది. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, ఉన్నతాధికారులు పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తారని సమాచారం. ఈ ఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించారు.

# 37వ డివిజన్ లో నామినేషన్ వేసిన ఉమారాణి



**చర్చ,గోదావరిఖని:** రామగుండం కార్పొరేషన్ 37 వ డివిజన్ నుండి ఉమారాణి నామినేషన్ దాఖలు చేశారు. గురువారం స్థానిక గాంధీనగర్ లోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో రిటర్నింగ్ ఆఫీసర్ కు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో రెండు సార్లు ప్రజలు ఆశీర్వదించిన స్వల్ప తేడాతో ఓడిపోయానని మళ్ళీ అవకాశం ఇస్తే ప్రజల్లోనే ఉంటూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి ఈసారి తప్పకుండా ఆదరించాలని కోరారు. తనకు డివిజన్ ప్రజలు కుటుంబంలాంటివారని,మీ అడ బిడ్డగా కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటానని మాటలకే పరిమితం డివిజన్ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానని తెలిపారు. డివిజన్లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడం, ప్రజా సమస్యలపై తక్షణం స్పందిస్తానని అన్నారు. డివిజన్లో ఏ సమస్య తలెత్తినా ప్ర

# గీతం యూనివర్సిటీ వద్ద వైసీపీ బృందం నిరసన





**విశాఖపట్నం, జనవరి 29:** గీతం యూనివర్సిటీ ఆధీనంలో ఉన్న 54.79 ఎకరాల భూమి క్రమబద్ధీకరణను వైసీపీ వ్యతిరేకిస్తోంది. గురువారం ఆ భూములను పరిశీలించేందుకు విశాఖపట్నంలోని వైసీపీ నేతల బృందం వెళ్లింది. ఈ బృందాన్ని మెయిన్ గేట్ వద్ద గీతం యూనివర్సిటీ భద్రతా సిబ్బంది అడ్డుకుంది. దీంతో ఆ బృందంలోని సభ్యులు యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద నిరసన చేపట్టారు. దాంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానిక పోలీసులు రంగంలోకి దిగి.. ఆ బృందాన్ని అక్కడ నుంచి తరలించేందుకు చర్యలు చేపట్టారు.గీతం యూనివర్సిటీ ఆధీనంలో ఉన్న 54.79 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కౌన్సిల్ తీర్మానాన్ని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను విశాఖపట్నంలోని వైసీపీ కార్పొరేటర్లతోపాటు స్థానికంగా ఆ పార్టీ నేతలు సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అందుకోసం ఈ భూములు పరిశీలించేందుకు సదరు బృందం గురువారం గీతం యూనివర్సిటీ వద్దకు చేరుకుంది. ఆ బృందం యూనివర్సిటీలోకి వెళ్లేందుకు ప్రయత్నించింది. వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని.. ఆందోళనకు దిగిన వైసీపీ నేతలను అరెస్ట్ చేసేందుకు సిద్ధమయ్యారు.

# ఏపీ లిక్కర్ కేసు ముగ్గురికి బెయిల్ మరో ఇద్దరికి షాక్




**అమరావతి, జనవరి 29:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులోనిందితుల బెయిల్ పిటిషన్లను ఏపీ హైకోర్టుకొట్టివేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడు(చెవిరెడ్డి అనుచరుడు)లకు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. అయితే.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డి, ముప్పిడి అవినాశ్ రెడ్డి బెయిల్ పిటిషన్లను మాత్రమం న్యాయస్థానం కొట్టివేసింది.బెయిల్ వచ్చిన ముగ్గురికి కోర్టు పలు షరతులను విధించింది. ప్రధానంగా పాస్‌పోర్టులను మేజిస్ట్రేట్ కోర్టులో సమర్పించాలని, న్యాయమూర్తి అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని ఆదేశించింది. అదే విధంగా బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి కూడా పలు కీలక ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు. ఈ షరతులకు సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది.ఇక ఈ కేసులో ఇప్పటికే ఐదుగురికి బెయిల్ మంజూరు అయిన విషయం తెలిసిందే. ఇందులో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, జగన్ సెక్రెటరీగా ఉన్న ధనుంజయ్ రెడ్డితో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప, రాజంపేట ఎంపీ అవినాశ్ రెడ్డి సహా మరొకరికి బెయిల్ వచ్చింది. తాజాగా మరో ముగ్గురికి కూడా బెయిల్ లభించింది. దీంతో ఈ కేసులో మొత్తం ఎనిమిది మందికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాదాపు వంద రోజుల తర్వాత సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడులకు బెయిల్ ఇవ్వడంతో పాటు పలు షరతులను హైకోర్టు విధించింది.

# కాకినాడలో విషాదం ఆటో బోల్తా పడి చిన్నారి మృతి




**కాకినాడ, జనవరి 29 :** కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కేంద్రీయ విద్యాలయ స్కూల్ విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటో.. రాయుడుపాలెం సెంటర్ వద్ద బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నాలుగో తరగతి చదువుతున్న ఐశ్వర్య అనే చిన్నారి తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆ చిన్నారిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ వార్త విన్న చిన్నారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ప్రమాద సమయంలో ఆటోలో మొత్తం తొమ్మిది మంది విద్యార్థులు ఉన్నారు. మిగిలిన ఎనిమిది మంది విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడిన విద్యార్థులందరినీ మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ జీజీహెచ్()కు తరలించారు.అధికారుల స్పందన..సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. ఆటో డ్రైవర్ అజాగ్రత్తే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. సామర్థ్యానికి మించి విద్యార్థులను ఆటోలో ఎక్కించడంపైనా ఆగ్రహం వ్యక్తమవుతోంది. స్కూల్ వాహనాల డ్రైవర్లు అతివేగాన్ని నియంత్రించాలని, పిల్లల భద్రత విషయంలో నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు.

# జగన్‌కు టీడీపీ ఎమ్మెల్యే చురకలు

**నంద్యాల, జనవరి 29:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టబోయే పాదయాత్రపై శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం శ్రీశైలంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలు చేస్తే.. చేసిన పాపాలు ఎక్కడికీ పోవంటూ వైఎస్ జగన్‌కు చురకలంటించారు. పాదయాత్ర చేసినా.. ఆ పాపాలు జగన్ వెంటే ఉంటాయన్నారు. ప్రజలకు ఏం తక్కువైందని మీరు పాదయాత్ర చేయబోతున్నారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమికి 164 సీట్లు వస్తే అందులో మీ కార్యకర్తలు కూడా తమకు ఓట్లు వేశారని అర్థం చేసుకోవాలని వైఎస్ జగన్‌కు సూచించారు.ఈ పాదయాత్ర ప్రజల కోసమా లేకుంటే కార్యకర్తల కోసమా చెప్పాలని జగన్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. టీటీడీ లడ్డులో కల్తీ నెయ్యిపై ఫైనల్ ఛార్జ్‌షీట్ సమర్పణ నేపథ్యంలో ఈ రోజు శ్రీశైలం ఆలయంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ప్రభుత్వం చేసిన పాపాలు తొలగిపోవాలని మల్లిఖార్జున స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసినట్లు వివరించారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీశారు జగన్‌పై ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఫైర్

**విజయవాడ, జనవరి 29 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి పాపం జగన్‌దేనని ధ్వజమెత్తారు. శ్రీవారి లడ్డూలో కలిసిన కల్తీ నెయ్యిపై సిట్ ఇచ్చిన నివేదికతో కూటమి నేతల ఆధ్వర్యంలో గురువారం.. పటమటలంక రామాలయంలో శుద్ధి కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రావు, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనూరాధ, జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.జగన్ క్షమాపణ చెప్పాలి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లడ్డూలో కల్తీ నెయ్యి కలిసిందని సిట్ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. జగన్ హయాంలో శ్రీవారి లడ్డూ ఎక్కువ రోజులు నిల్వ ఉండేది కాదని.. ఎందుకలా అవుతోందని చాలామంది తనను అడిగేవారని గుర్తుచేశారు. ఒక్క లడ్డూలోనే కాదని.. అన్నప్రసాదంలోనూ నాడు నాణ్యత లోపించిందన్నారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలను



జగన్ రెడ్డి దెబ్బతీశారని ఆగ్రహించారు. హిందువులకు అత్యంత పవిత్రమైన క్షేత్రం తిరుపతి అని.. అక్కడి లడ్డూనే కల్తీ చేయడమనేది మహా పాపమని ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లాది మంది హిందువులకు జగన్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారుహిందువుల మనోభా వాలు దెబ్బతిన్నాయి: గద్దె అనూరాధజగన్ హయాంలో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనూరాధ ధ్వజమెత్తారు. శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని సిట్ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ఎక్కడా పాలు కొనలేదు.. కానీ నెయ్యి ఎలా తయారైంది. అని ప్రశ్నించారు. లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని సిట్ నివేదికలో ప్రస్తావించిందన్నారు. సిట్ నివేదికతో తాము ఆలయాల శుద్ధి కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. జగన్ హిందువులకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారామె.

# కెమికల్స్ వాడి శ్రీవారి లడ్డూ తయారు చేశారు జగన్ అండ్‌కోపై మంత్రి సత్యకుమార్ ధ్వజం


**ప్రకాశం, జనవరి 29 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో తిరుపతి లడ్డూను కల్తీ చేశారని.. ఆ పాపం జగన్ అండ్‌కోదేనని ధ్వజమెత్తారు. కోట్లాదిమంది భక్తులు ఆరాధించే తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడారని సిట్ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. కెమికల్స్ ఉపయోగించి లడ్డూ తయారు చేశారని ఆగ్రహించారు. రూ.250 కోట్ల అవినీతి చేసిన వాళ్లని జైలుకు పంపితే దాన్ని రెడ్‌బుక్ రాజ్యాంగం అని ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు.రప్పా రప్పా అన్న వాళ్లని వదిలేయాలి.ప్రకాశం జిల్లాలో మంత్రి సత్యకుమార్ గురువారం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మీడియాతో మాట్లాడారు. తప్పు చేసిన వాళ్లని వదిలేయండి, రప్పా రప్పా అన్న వాళ్లని వదిలేయండి, తలలు ఎగరేసి నరుకుతామనే వాళ్లని ఉపేక్షించాలనేలా జగన్ మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ వలన ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని స్పష్టం చేశారు.జగన్ మాటలు నవ్వువస్తోంది.'ఇద్దరు వ్యక్తుల మధ్య



జరిగిన ఓ వ్యక్తిగత విషయాన్ని వైసీపీ భూతద్దంలో చూపిస్తోందని మంత్రి సత్యకుమార్ దుయ్యబట్టారు. 'వ్యక్తిగత విషయాలను కూటమి ప్రభుత్వానికి రుద్దే ప్రయత్నం వైసీపీ చేస్తోంది. జగన్ మాటలు చూసి ఆయన అవగాహన రాహిత్యంపై నవ్వొస్తోంది. సొంత బాబాయ్‌కి గొడ్డలి పోటు వేసి గుండెపోటుగా నమ్మించాలని జగన్ చూశారు. సొంత చెల్లెలి మీదే తండ్రిని చంపిన కేసు మోపాలని చూశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి భూములు కొట్టేయాలని జగన్ చూశారు. సొంత ఖజానా నింపుకోవడం కోసం నాణ్యతలేని మద్యం అమ్మి ప్రజలు ప్రాణాలు తీయడం జగన్‌కి పాపంగా కనిపించడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావించకుండా బాధ్యతలు విస్మరించి అసత్య ప్రచారాలు చేసుకుంటున్నారు' అని మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు.జగన్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి..కదిరిలో ప్రైవేటు హాస్పిటల్లో గర్భిణీ మరణిస్తే హాస్పిటల్ మూసివేశామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. 'ప్రభుత్వ హాస్పిటల్‌లో మరణించినట్లుగా వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే జగన్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. వారానికి ఒకరోజు విజిటర్ పొలిటీషియన్ లా జగన్ ఏపీకి వచ్చి పోతున్నారు. జగన్‌కి ఇప్పటికే ప్రజలు గుణపాఠం చెప్పారు.. ఆత్మ విమర్శ చేసుకొని సరైన మార్గంలో రాకపోతే మీ రాజకీయ సమాధి మీరే కట్టుకున్నట్లే. ఏపీలో అమాయకులను మా ప్రభుత్వం అరెస్టు చేయలేదు. మద్యం కేసులో ఉన్నవాళ్లు, ప్రజల ప్రాణాలు తీసిన వాళ్లు అరెస్టయ్యారు. పోలింగ్ బూతుల్లోకెళ్లి గొడ్డలితో దాడులు చేసిన వాళ్లే అరెస్టయ్యారు' మంత్రి సత్యకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పర్యాటక రంగాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తాం

**అనకాపల్లి జిల్లా, జనవరి 29 :** రాష్ట్ర పర్యాటక రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. గురువారం అనకాపల్లి జిల్లాలో అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనకాపల్లి ఉత్సవ్ నేపథ్యంలో ముత్యాలమ్మపాలెం తీరంలో.. విద్యుత్ దీపాలు, బీచ్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్, లైవ్ బ్యాండ్, ఫుడ్ స్టాల్స్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా ఉన్నారు.వైభవంగా అనకాపల్లి ఉత్సవ్.అనకాపల్లి ఉత్సవ్‌ను ఈనెల 30, 31 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని హోం మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ



సీఎం పవన్ కల్యాణ్‌ల ఆధ్వర్యంలో ఏపీలో పర్యాటక శాఖ అభివృద్ధి చెందుతోందని చెప్పుకొచ్చారు. గతంలోనూ విశాఖపట్నం ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించామని ఆమె గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.కార్నివాల్ ఏర్పాటు.స్థానిక కళాకారులకు ఈ ఉత్సవాల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోం మంత్రి తెలిపారు. ఈ మేరకు ముత్యాలమ్మపాలెం తీరంలో అనేక కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. కొండకర్ల లోనూ వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని వివరించారు. అనకాపల్లిలో ఫ్లవర్ షో, క్రాకర్స్ షో, సంగీత విభావరి సహా కార్నివాల్‌నూ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. గజ ఈతగాళ్లను కూడా తీరంలో సిద్ధంగా ఉంచుతున్నామన్నారు.

# జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో దోచుకున్నారు

**విజయవాడ, జనవరి 29 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లల్లో మత్స్యకారులకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. వారికి కేటాయించిన డబ్బులు ఇతర వాటికి ఉపయోగించారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో వల, తెప్ప ఏవీ ఇవ్వలేదని దుయ్యబట్టారు. చిరిగిన వలను కుట్టు కోవడానికి కూడా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆగ్రహించారు. జగన్ హయాంలో చాలా బకాయిలు పెట్టడంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ఆయన తెలిపారు.మత్స్యకారుల కోసం సంక్షేమ పథకాలు.విజయవాడలో గురువారం ఏపీ ఫిషరీస్ ఛైర్మన్, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకార సభ జరిగింది. ఏపీ ఆఫ్కాఫ్ ఛైర్మన్‌గా యాటగిరి రాంప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సభలో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఇతర



నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఫిషరీస్ సొసైటీ వృద్ధి చెందిన తీరుపై అధ్యయనం చేస్తామని తెలిపారు. ఏపీలో మంచి ఫలితాలు సాధించేలా శిక్షణ ఇప్పిస్తామని చెప్పుకొచ్చారు. 2019కి ముందు చంద్రబాబు మత్స్యకారుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కొక్కటిగా సరిచేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు.పాత బకాయిలను చెల్లిస్తున్నాం.పాత బకాయిలను కూడా ఈ ప్రభుత్వం చెల్లిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అందించే సహకారంతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఛైర్మన్, డైరెక్టర్ అని కాకుండా అందరూ కలిసి మత్స్యకారులు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. బీసీల్లో ఉన్న అన్నికులాల వారు ఆర్థికంగా ఎదగాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం చేసిన దుర్మార్గాల వల్ల ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో మత్స్యకారుడు చనిపోతే వారికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కానీ ప్రస్తుతం ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ 18 నెలల్లో మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎంతో సాయం అందించిందని వివరించారు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

# ఏసీబీ మెరుపు సోదాలు వాటిపై అధికారుల ఫోకస్

**అమరావతి, జనవరి 29 :** ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం మెరుపు సోదాలు జరిపారు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే సమాచారంతో ఒకే రోజు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్లలో ఏకకాలంలో రైడ్స్ నిర్వహించారు. విజయనగరంలో ఓ హోంగార్డు, చిత్తూరు జిల్లాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఉద్యోగులే లక్ష్యంగా ఈ సోదాలు కొనసాగుతున్నాయి.హోంగార్డు ఇంట్లో.విజయనగరం జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న హోంగార్డు ఎన్.శ్రీనివాస రావు ఆదాయానికి మించి భారీగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి ఆయన ఆస్తుల చిట్టాను వెలికితీసే పనిలో పడ్డారు. విజయనగరం, విశాఖపట్నం జిల్లాలోని మొత్తం నాలుగు ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయి. శ్రీనివాసరావు నివాసంతో పాటు, ఆయన సన్నిహితులు, బంధువుల ఇళ్లలో కూడా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏసీబీ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఈరోజు తెల్లవారుజాము నుంచే రికార్డులను పరిశీలిస్తున్నాయి.గ్రేడ్-2 ఉద్యోగి ఆస్తులపై.మరో ఆపరేషన్‌లో భాగంగా.. రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గ్రేడ్-2 ఉద్యోగిగా పనిచేస్తున్న నల్లపోగు తిరుమలేశ్ ఇంటిపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఒక సాధారణ గ్రేడ్-2




ఉద్యోగి హోదాలో ఉండి, కోట్ల రూపాయల విలువైన ఆస్తులు సంపాదించారనే ఫిర్యాదులతో అధికారులు ఈ సోదాలు చేపట్టారు.రేణిగుంట, తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోని మొత్తం ఐదు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు అధికారులు. ఏసీబీ ఏఎస్పీ విమలకుమారి నేతృత్వంలో మొత్తం ఐదు బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. తిరుపతిలో తిరుమలేశ్ నివాసంతో పాటు మరో రెండు ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి మండలం డీసీ పల్లెలోని ఆయన స్వగృహం, బంధువుల ఇళ్లలో అధికారులు పత్రాలను పరిశీలిస్తున్నారు.దాడుల వెనుక ప్రధాన కారణాలు..ఏపీలో అధికారుల అవినీతిపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ అధికారులు చర్యలు చేపట్టారు. కింది స్థాయి నుంచి పైస్థాయి ఉద్యోగుల వరకు ఎవరినీ వదిలిపెట్టకుండా సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తులు..జీతానికి మించిన విలాసవం తమైన జీవితం, స్థిరాస్తుల కొనుగోలుపై నిఘా ఉంచిన అధికారులు ఈ సోదాలు చేశారు. తమ పేరు మీద కాకుండా బంధువుల పేరు మీద ఆస్తులు రిజిస్టర్ చేసినట్లు ఏసీబీ అధికా రులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ సోదాల్లో భాగంగా భారీగా నగదు, బంగారు ఆభరణాలు, భూములకు సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారంఅధికారుల తదుపరి చర్యలుప్రస్తుతం ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. స్వాధీనం చేసుకున్న పత్రాల విలువ, బ్యాంకు లాకర్ల వివరాలు, ఇతర బినామీ ఆస్తుల లెక్క తేలాల్సి ఉంది. సోదాలు పూర్తయిన తర్వాత ఎంత విలువైన ఆస్తులు పట్టుబడ్డాయనే విషయాన్ని ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించనున్నారు.అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం ఏసీబీని మరింత బలోపేతం చేసింది. ఈ క్రమంలో జరిగిన ఈ మెరుపు దాడులు ప్రభుత్వ ఉద్యోగుల్లో వణుకు పుట్టిస్తున్నాయి. అక్రమంగా ఆస్తులు సంపాదిస్తే చట్టం నుంచి తప్పించుకోలేరని ఈ సంఘటనలు నిరూపిస్తున్నాయి.

# అజిత్ పవార్ విమానం బ్లాక్ బాక్స్ దొరికింది – వేగంగా దర్యాప్తు పూర్తి చేస్తాం : కేంద్రం

**మహారాష్ట్ర:** డిప్యూటీ సీఎం అజిత్ పవార్ విమాన ప్రమాదంపై కేంద్ర పౌర విమానయాన శాఖ కీలక ప్రకటన చేసింది. బుధవారం ఉదయం బారామతిలో కూలిపోయిన లీయర్ జెట్45 మోడల్ విమానంలోని బ్లాక్ బాక్స్‌ను రికవర్ చేశామని వెల్లడించింది. ఈ దుర్ఘటనపై వేగంగా దర్యాప్తును ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపింది. ఈమేరకు ఎక్స్ వేదికగా పౌర విమానయాన శాఖ గురువారం ఒక ట్వీట్ చేసింది. సమగ్రంగా, పారదర్శకంగా, వేగంగా దర్యాప్తును పూర్తి చేసేందుకు టాప్ ప్రయారిటీని ఇస్తామని స్పష్టం చేసింది. దిల్లీలోని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ)కు చెందిన ముగ్గురు అధికారుల టీమ్, పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) ముంబయి ప్రాంతీయ కార్యాలయానికి చెందిన మరో ముగ్గురు ఆఫీసర్ల టీమ్ జనవరి 28నే సంఘటనా స్థలాన్ని సందర్శించిందని వెల్లడించింది. లీయర్ జెట్45 విమానం బ్లాక్ బాక్స్‌ను ఆ నిపుణుల టీమ్ రికవర్ చేసిందని పేర్కొంది. 2025 ఏఏఐబీ మార్గదర్శకాల్లోని 5, 11 నిబంధనల ప్రకారం దర్యాప్తు చేస్తామని పౌర విమానయాన శాఖ తెలిపింది. విమాన ప్రమాదం వివరాలతో నిర్ణీత గడువులోగా సమగ్ర వివరాలతో దర్యాప్తు నివేదికను విడుదల చేస్తామని చెప్పింది. బ్లాక్ బాక్స్ నుంచి లభించే వివరాలివీ ఏఏఐబీ, డీజీసీఏ విభాగాల దర్యాప్తు అధికారులు విమానం బ్లాక్ బాక్స్‌లోని సమాచారం, వాయిస్ రికార్డింగ్స్ ఆధారంగా దర్యాప్తు జరపనున్నారు. కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్), ఫ్లైట్ డాటా రికార్డర్ (ఎఫ్‌డీఆర్) అనే రెండు



వేర్వేరు రికార్డింగ్ పరికరాలను కలిపి బ్లాక్ బాక్స్ అంటారు. ఇవి రెండూ విభిన్న రకాల పనులు చేస్తాయి. సీవీఆర్ అనేది విమానంలోని వారి మాటలను రికార్డు చేస్తుంది. పైలట్లు జరిపే సంభాషణలన్నీ ఇందులో నిక్షిప్తం అవుతాయి. ఇక ఎఫ్‌డీఆర్‌లో విమానం సాంకేతిక సమాచారం నిక్షిప్తం అవుతుంది. భౌతికంగా దాని పనితీరు ఎలా ఉంది? ఎంత వేగంతో ఎగిరింది? ఎంత ఎత్తులో ఎగిరింది? ఏ వైపుగా కదలికలు సాగించింది? ఇంజిన్ ఎలా పనిచేసింది? ఆటోపైలట్ సెట్టింగ్స్ ఎలా ఉన్నాయి? అనే వివరాలన్నీ దీని ద్వారా తెలిసిపోతాయి. ఇక పలు ఆధునిక విమానాల్లో కాక్‌పిట్ వాయిస్ అండ్ డాటా రికార్డర్ (సీవీడీఆర్) ఉంటుంది. ఈ ఒక్క పరికరమే సీవీఆర్, ఎఫ్‌డీఆర్‌ల పనులను ఏకకాలంలో చేయగలదు. విమానంలోని ఒక ఫైర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్ బాక్స్‌లో భద్రంగా సీవీడీఆర్ ఉంటుంది. చాలా రకాల సమాచారం ఉంటుంది కాబట్టే, బ్లాక్ బాక్స్ విశ్లేషణ అజిత్ పవార్ విమాన ప్రమాద ఘటనలో కీలకంగా మారనుంది. ఏడీఆర్ నమోదు చేసిన పోలీసులుత్వరలో మహారాష్ట్రలో జిల్లా పరిషత్ ఎన్నికలు జరగనున్నాయి. ఈనేపథ్యంలో బారామతి పరిధిలో ఎన్నికల ప్రచారం చేసేందుకు బుధవారం ఉదయం ముంబయి నుంచి బారామతికి లీయర్ జెట్45 విమానంలో 66 ఏళ్ల అజిత్ పవార్ బయలుదేరారు. కానీ బారామతి ఎయిర్‌పోర్టులోని రన్‌వేపై ల్యాండింగ్ కావడానికి కొన్ని సెకన్ల ముందు విమానం పేలిపోయింది. దీంతో విమానంలో ఉన్న అజిత్ పవార్, మరో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. దీనిపై బారామతి తాలూకా పోలీసులు యాక్సిడెంటల్ డెత్ రిపోర్ట్ (ఏడీఆర్)ను నమోదు చేశారు. అధికార లాంఛనాలతో అజిత్ పవార్ అంత్యక్రియలుఅజిత్ పవార్ అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో గురువారం ఉదయం అధికార లాంఛనాలతో జరిగాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవిస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మరణించిన సందర్భంగా ఒకరోజు సెలవు దినాన్ని, మూడు రోజుల సంతాప దినాలను సీఎం దేవేంద్ర ఫడణవిస్ ప్రకటించారు. కాగా, అజిత్ పవార్‌కు భార్య సునేత్రా పవార్, కుమారులు జై పవార్, పార్థ పవార్ ఉన్నారు. వీరంతా రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నారు

# అశ్రునయనాల మధ్య అజిత్ పవార్ అంత్యక్రియలు

**మహారాష్ట్ర:** విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య జరిగాయి. గురువారం బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అజిత్‌కు అంతిమ సంస్కారాలు నిర్వహించారు కుటుంబసభ్యులు కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్, తదితర రాజకీయ ప్రముఖులు అంతక్రియల్లో పాల్గొన్నారు. గురువారం ఉదయం అజిత్ పవార్ పార్థివదేహాన్ని బారామతిలోని అహల్యాదేవి ఆసుపత్రి నుంచి ఆయన స్వగ్రామం కాటేవాడికి తరలించారు. ఆ తర్వాత అంబులెన్స్‌లో జేడీ మాడ్గుల్కర్ ఆడిటోరియానికి అజిత్‌పవార్ భౌతికకాయాన్ని తరలించారు. అక్కడి నుంచి విద్యా ప్రతిష్ఠాన్ మైదానం వరకు అజిత్ పవార్ అంతిమయాత్ర సాగింది. తమ అభిమాన నేత దాదాకు తుది వీడ్కోలు పలికేందుకు వేలాది మంది అంత్యక్రియలు జరిగే ప్రాంతానికి తరలివచ్చారు. మరఠ్వాడా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో విద్యా ప్రతిష్టాన్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ప్రమాదం ఎలా జరిగిందంటే బుధవారం ఉదయం బారామతి విమానాశ్రయం సమీపంలో జరిగిన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం చెందారు. విమానం రన్‌వేపై దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో కుప్పకూలి మంటల్లో చిక్కుకుంది. బుధవారం ఉదయం వీఎస్ఆర్ వెంచర్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన లీర్‌జెట్ 45 విమానం అజిత్ పవార్‌ను తీసుకుని ముంబయి నుంచి బయలుదేరింది. అది బారామతికి చేరుకున్నాక ల్యాండింగ్‌కు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్




(ఏటీసీ) నుంచి అనుమతి లభించింది. అయితే దృశ్య స్పష్టత లేని కారణంగా రన్‌వే దగ్గరకు వచ్చిన విమానాన్ని పైలట్ మళ్లీ గాల్లోకి లేపారు. విమానాశ్రయం చుట్టూ కొంతసేపు తిరిగాక మరోసారి దిగేందుకు ఏటీసీ అనుమతించింది. దీనికి పైలట్ నుంచి ఎటువంటి తిరుగు సమాధానం (రీడ్ బ్యాక్) రాలేదు. ఆ వెంటనే రన్‌వే చివరన కూలిన విమానం మంటల్లో చిక్కుకుంది. దీంతో అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం బారామతికి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పవార్‌కు భార్య సునేత్ర పవార్ (రాజ్యసభ సభ్యురాలు), ఇద్దరు కుమారులు పార్థ్, జే ఉన్నారు. శరద్ పవార్‌కు సరైన రాజకీయ వారసుడు అజితే1959, జులై 22న ఆశా, అనంత్‌రావ్ పవార్ దంపతులకు అజిత్ పవార్ జన్మించారు. మరాఠ్వాడా రాజకీయ దిగ్గజం శరద్‌పవార్ ఆయనకు స్వయానా చిన్నాన్న. బాబాయి అడుగుజాడల్లో నడుస్తూ అజిత్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 1982లో ఒక చక్కెర కర్మాగారం పరిపాలనా బోర్డు సభ్యునిగా ఎన్నికయ్యారు. 1991లో బారామతి నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికైనప్పటికీ తదనంతరం ఆ స్థానాన్ని తన బాబాయి కోసం త్యజించారు. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) వ్యవస్థాపకుడైన శరద్ పవార్‌కు సరైన రాజకీయ వారసుడు అజితే అని భావించేంతగా పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలతో గట్టి అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు. కాలక్రమంలో సొంత బలం కలిగిన నేతగా, వ్యూహకర్తగా ఎదిగారు. నిర్విరామంగా శ్రమించే వ్యక్తిగా గుర్తింపుపొందారు. ఎన్ని వివాదాలు చుట్టుముట్టినా ప్రతి సంక్షోభం నుంచి విజేతగా బయటికి వచ్చారు. రూ.70 వేల కోట్ల నీటిపారుదల కుంభకోణం కానీ, తన కుమారుడు పార్థ్‌తో సంబంధం ఉన్న పుణె భూ వివాదం కానీ అజిత్‌ను ఏమీ చేయలేకపోయాయి. కాంగ్రెస్, శివసేన, బీజేపీ ప్రభుత్వాల్లో ఆయన ఉపముఖ్యమంత్రిగా పనిచేయడం విశేషం. పోటీ చేయనని మళ్లీ చేసి విజయంపవార్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న బారామతిలో కొన్నేళ్లుగా అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో అజిత్ పవార్ తన సతీమణి సునేత్రను అభ్యర్థిగా నిలబెట్టగా, శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే పోటీకి దిగి విజయం సాధించారు. దీంతో బారామతి ప్రజలపై అలక వహించిన అజిత్, ఇంకోసారి ఇక్కడి నుంచి పోటీ చేయనని ప్రకటించారు. ఆ తర్వాత మనసు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు.

# యూజీసీ నిబంధనలలో స్పష్టత లేదు స్టే విధించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జనవరి 29:** సుప్రీంకోర్టు కొత్త నిబంధనలను నిలిపివేసింది. ప్రాథమికంగా చూస్తే, నిబంధనల భాషలో స్పష్టత లేదని అనిపిస్తోందని భారత అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. దుర్వినియోగాన్ని నిరోధిం చడానికి భాషను మెరుగుపరచడానికి దర్యాప్తు అవసరమని తెలిపింది. యూజీసీ నిబంధనలను తిరిగి రూపొందించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అప్పటి వరకు, పాత 2012 నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపింది. ఈ కేసులో తదుపరి విచారణ మార్చి 19న జరుగుతుంది. యూజీసీ కొత్త నియమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే గురువారం (జనవరి 29), భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం విద్యార్థుల మధ్య వివక్షతను ఆరోపిస్తూ కొత్త ఈక్విటీ నియమాలను సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఇరు వాదనలు విన్న తర్వాత, యూజీసీ ప్రమోషన్ ఆఫ్ ఈక్విటీ రెగ్యులేషన్స్ 2026పై సుప్రీంకోర్టు స్టే విధించింది. సుప్రీంకోర్టులో చర్చ సందర్భంగా ఏమి జరిగిందో పరిశీలిద్దాం..కొత్త యూజీసీ నిబంధనలను సవా ు చేస్తూ



దాఖలైన పిటిషన్లను విచారణ జరిగింది. పిటిషనర్ల తరపు న్యాయవాది, కొత్త నియమం సమాజంలో వివక్షను సృష్టిస్తుందని వాదించారు. "రాజ్యాంగం అందరికీ రక్షణ కల్పిస్తుంది. పౌరులందరికీ రక్షణ కల్పించాలి. అయితే, కొత్త నిబంధనలు గందరగోళంగా ఉన్నాయి. సమాజంలో వివక్షను సృష్టిస్తున్నాయి. అవి వర్గాలకు మాత్రమే అనుకూలమని సూచిస్తున్నాయి అని పేర్కొన్నారు. వివక్షను నిబంధన 3(వ) ఇప్పటికే నిర్వచిస్తుందని పిటిషనర్ల తరపు న్యాయవాది వాదిం చారు. అలా నిర్వచిస్తున్నప్పుడు 3(ఎ) అవసరం ఏమిటి? ఇది సమాజంలో విభజనలను సృష్టిస్తుంది. "ఇతర సామాజికవర్గాలపై వివక్షకు ఉదాహరణలు ఉన్నాయి, కానీ నేను అలా చేయడం లేదు" అని న్యాయవాది అన్నారు. దీనికి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. "అంత అవసరం లేదు. కొత్త నియమాలు ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు)కి అనుగుణంగా ఉన్నాయా లేదా అని మాత్రమే మేము పరిశీలిస్తున్నాము" అని అన్నారు. ప్రాథమికంగా ఈ నియంత్రణ భాష అస్పష్టంగా ఉందని, నిపుణులు దానిని పరిశీలించి, దుర్వినియోగం కాకుండా దానిని సవరించాలని జజీ× జస్టిస్ సూర్యకాంత్‌తో అన్నారు. ఇది కొన్ని వర్గాలపై మాత్రమే వివక్షను కలిగిస్తుందన్నారు. దీంతో జజీ× సూర్యకాంత్, "ఒక దక్షిణ భారత విద్యార్థి ఉత్తర భారతదేశంలోని కళాశాలకు వచ్చి అనుచిత వ్యాఖ్యలు పడాల్సి వచ్చిందనుకుందాం. సెక్షన్ 3(ఇ) దానిని ప్రస్తావిస్తుందా?" అని సీజేఐ ప్రశ్నించారు. దానికి బదులిచ్చారు, "అవును. మేము చెప్పేది అదే, కొన్ని కులాల ప్రత్యేక విభాగాన్ని సృష్టించాల్సిన అవసరం లేదు." అన్నారు.

# ప్రపంచ స్థాయిలో ఉండేలా అమరావతి నిర్మాణం

**న్యూఢిల్లీ, జనవరి 29:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ మేరకు ఢిల్లీలో ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ బెంగళూరులో ఉంటూ.. అప్పుడప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌కు వచ్చి రాష్ట్ర సంబంధిత అంశాలను కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం 19 నెలల్లో 10 రోజులైనా ఆంధ్రప్రదేశ్‌లో నివాసమున్నారా? అని జగన్‌ను ప్రశ్నించారు ఎంపీ. కనీసం ఈ రాష్ట్రం గురించి వైసీపీ అధినేతకు తెలుసా అని నిలదీశారు. రాష్ట్రంలో జగన్ పాలనను ప్రజలు తిరస్కరించి బుద్ధి చెప్పారని అన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు. ఆ విషయం సీఎంకు తెలుసు. జగన్ పాలనలో చేసిన అప్పులను తీర్చేందుకు.. చంద్రబాబు అనుభవం, వ్యూహాలతో రాష్ట్రాన్ని గాడినపెట్టారని అప్పలనాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరగొద్దని, పారిశ్రామికవేత్తలు రావొద్దని జగన్ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. పెట్టుబడుల కోసం దావోస్‌కు ఎక్కువసార్లు వెళ్లిన సీఎంలు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమేనని.. పారిశ్రామిక అభివృద్ధి జరిగితే రాష్ట్ర



పురోగతి సాధ్యమవుతుందని ఆయనకు తెలుసన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు చేసిన అభివృద్ధికి నాంది పలుకుతున్న పరిస్థితి ఉందని చెప్పారు. భక్తులకు సమాధానం చెప్పండి..జగన్ ముఠా సభ్యులు మాట్లాడుతున్న తీరుపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి జరిగిందని ఆరోపణలు చేసి దొరికిపోయిన సందర్భాలు చూశామని, ఏదీ జరగలేదని వారు మీడియా, సోషల్ మీడియాల ద్వారా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కల్తీ నెయ్యి విషయంలో సిట్ ఆధారాలతో సహా నిరూపించిందన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని.. వారికి వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో తిరుమలను ఆదాయంగా మార్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశారని ఆరోపించారు. జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు. టీడీపీది కీలక పాత్ర. దేశం, రాష్ట్ర అభివృద్ధిలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోందని అప్పలనాయుడు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు.. నాలుగు పిల్లర్లుగా రాష్ట్రాన్ని దేశంలో ఉన్నతస్థానానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. అమరావతిలో బ్రహ్మాండంగా, ప్రపంచ స్థాయిలో ఉండే విధంగా నిర్మాణం జరుగుతోందన్నారు. పోలవరం, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, రాయలసీమ అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారంటూ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం ఏటా తగ్గుతూవస్తోంది - ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్




**న్యూఢిల్లీ, జనవరి 29:** 2026-27 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి 6.8 నుంచి 7.2 శాతం మధ్య ఉంటుందని కేంద్రం అంచనా వేసింది. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన 7.4 శాతం కంటే కాస్త తక్కువ. ప్రపంచ అనిశ్చితుల మధ్య స్థిరమైన వృద్ధి అంచనా, జాగ్రత్తపరమైన అవసరమే, కానీ నిరాశావాదం కాదని సర్వే వెల్లడించింది. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2025-26 ఆర్థికసర్వేను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలోనే కేంద్ర ఆర్థిక సర్వేలో తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రస్తావించారు. తెలుగు రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం ఏటా తగ్గుతూవస్తోందని పేర్కొంది. తెలంగాణలో ద్రవ్యోల్బణం 8.61 నుంచి 0.20 శాతానికి తగ్గగా, ఏపీలో ద్రవ్యోల్బణం 7.57 నుంచి 1.39 శాతానికి దిగివచ్చిందని వెల్లడించింది. సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరు, రానున్న సంవత్సరంలో ఎదురయ్యే సవాళ్లను అంచనా వేస్తూ ఎకనామిక్ అఫైర్స్ విభాగంలోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందించింది. ఇటీవలి సంవత్సరాల్లో తీసుకున్న విధానపరమైన సంస్కరణల ప్రభావాన్ని వృద్ధి అంచనా పరిగణనలోకి తీసుకున్నట్లు వివరించింది. లోక్‌సభలో ఆర్థికసర్వే ప్రవేశపెట్టిన అనంతరం సభను ఫిబ్రవరి 1వ తేదీకి వాయిదా వేశారు.

# పంజాబ్ సరిహద్దుల్లో భారీ కుట్ర భగ్నం హెరాయిన్, ఆయుధాలు స్వాధీనం

**పంజాబ్ :** పంజాబ్ సరిహద్దు ప్రాంతంలో పోలీసులు గురువారం భారీ ఉగ్రకుట్రను భగ్నం చేశారు. అక్కడి పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్, అక్రమ ఆయుధాలను రవాణా చేస్తున్న ముఠా గుట్టును రట్టు చేశారు అమృత్‌సర్ పోలీసులు. విలేజ్ డిఫెన్స్ కమిటీ అందించిన సమాచారం మేరకు అమృత్‌సర్ రూరల్ పోలీసులు మెరుపుదాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీ మొత్తంలో హెరాయిన్, మందుగుండు సామగ్రి సహా ఓ గన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌కు



సంబంధించిన వివరాలను పంజాబ్ డీజీపీ గౌరవ్ యాదవ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దాడుల్లో సుమారు 43 కిలోల హెరాయిన్, 4 హ్యాండ్ గ్రెనేడ్లు, ఒక స్టార్ మార్క్ పిస్టల్, 46 బులెట్లు సహా ఓ బైక్‌నూ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. విలేజ్ డిఫెన్స్ కమిటీ సభ్యుల అప్రమత్తత వల్లే ఈ స్మగ్లింగ్‌ను ఛేదించామని డీజీపీ తెలిపారు. ఈ కేసులో అమృత్‌సర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ కాగా.. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. అక్కడకు ఆ ఆయుధాలు, హెరాయిన్ ఎలా వచ్చాయి? దాని వెనకున్న పరిస్థితులు ఏమిటనే కోణంలో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టినట్టు డీజీపీ వెల్లడించారు.

# మాపై చేసిన ఆరోపణలపై కోర్టును ఆశ్రయిస్తాం

**ఢిల్లీ, జనవరి 29 :** టీటీడీ దేవస్థానానికి సంబంధించి కల్తీ నెయ్యి అంశంపై సుప్రీంకోర్టు నియమించిన సిట్.. నెల్లూరు ఏసీబీ కోర్టులో ఛార్జ్ షీట్ సమర్పించిందని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఫైనల్ చార్జ్‌షీట్‌లో నెయ్యిలో కల్తీ జరిగిందని, కానీ జంతు కొవ్వు లేదని సిట్ చెప్పిందని ప్రస్తావించారు. వైసీపీ హయాంలో స్వామివారికి సమర్పించే ప్రసాదంలో కూడా నెయ్యికి బదులు యానిమల్ ఫ్యాట్ వాడారని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారని




గుర్తుచేశారు. భక్తులు ఆందోళనకు లోనయ్యారు..ప్రపంచ వ్యాప్తంగా ఉండే శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినే పరిస్థితి వచ్చిందని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. దేశంలో ఎంతోమంది భక్తులు ఆందోళనకు లోనయ్యారని చెప్పుకొచ్చారు. స్వామి వారి ప్రసాదంలో జంతువు కొవ్వు కలిపారని వస్తున్న వార్తలపై తాను సుప్రీంకోర్టును ఆశ్రయించానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే సిట్ విచారణపై తమకు నమ్మకం లేదని.. సుప్రీం కోర్టులో స్వతంత్ర దర్యాప్తు సంస్థల ద్వారా విచారణ జరిపించాలని పిటిషన్ వేశానని ప్రస్తావించారు. లడ్డూలో జంతు కొవ్వు కలవలేదని సిట్ చెప్పింది..'విచారణ రిపోర్టు రాకుండానే రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు మాట్లాడటం సరికాదని సుప్రీంకోర్టు కూడా చెప్పింది. తిరుపతి లడ్డూ విషయం ఎంతోమంది భక్తుల మనోభావాలకు సంబంధించింది. 2024 జూలైలో సప్లై చేసిన నెయ్యిలో కల్తీ జరిగిందా లేదా అనే విషయం నిర్ధారణ చేయాలని సిట్ వేశారు. ఆ నెయ్యిని స్వామివారి ప్రసాదంలో వాడారో లేదో తేల్చాలని సిట్ వేశారు. నెయ్యిలో కల్తీ జరిగింది, కానీ జంతువు కొవ్వు కలవలేదని స్పష్టంగా సిట్ చెప్పింది. వైసీపీ హయాంలో జూలైలో నాలుగు ట్యాంకర్లు వస్తే వాటిలో కూడా జంతువుల కొవ్వు కలవలేదని తేల్చి చెప్పారు. ఆ నాలుగు ట్యాంకర్ల నెయ్యిని సైతం వేరే రూపంలో టీటీడీకి సప్లై చేసి లడ్డూ తయారీలో వాడారు. నాపై, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు చేశారు. మాపై చేసిన ఆరోపణలపై కోర్టును ఆశ్రయిస్తాం' అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

# యూజీసీ కొత్త రూల్స్‌పై సుప్రీం కోర్టు స్టే తిరోగమనం వైపు వెళ్తున్నామా అని ప్రశ్న

**న్యూఢిల్లీ, జనవరి 29:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఇటీవల విడుదల చేసిన కొత్త రూల్స్‌పై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. 'ఈక్విటీ రెగ్యులేషన్స్' పేరుతో యూజీసీ ఈ నెల 13న విడుదల చేసిన కొత్త నిబంధనలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా రూల్స్ అమలుపై స్టే విధిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ కేంద్ర ప్రభుత్వంతో పాటు యూజీసీకి నోటీసు లు జారీ చేసింది. తాజా రూల్స్ స్పష్టంగా లేవని, ఇవి సమాజాన్ని విడదీసేలా లేదా సమాజంలో అలజడి సృష్టించే ప్రమాదం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. "75 ఏళ్ల స్వతంత్ర భారతంలో మనం వర్గాలులేని సమాజాన్ని నిర్మించామా.. లేక సమాజాన్ని మళ్లీ తిరోగమనం వైపు తీసుకెళ్తున్నామా..? తమ సంస్కృతిని పాటిస్తున్న దక్షిణాది వారిపై, ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులపై ఇంకా ర్యాగింగ్ చేస్తున్నాం. వారిపై కామెంట్ చేస్తున్నాం. ఇంకా మీరు ప్రత్యేక హాస్టళ్ల గురించి అడుతున్నారు. అదృష్టవశాత్తు మన దేశంలో కులాంతర వివాహాలు జరుగుతున్నాయి. హాస్టళ్లలో అందరూ కలిసే ఉంటున్నారు. అమెరికాలోలాగా నల్లజాతీయులకు, శ్వేత జాతీయులకు వేర్వేరు పాఠశాలలున్నట్లు.. మనం విభజన కలిగిన పాఠశాలలవైపు వెళ్లడం లేదు" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో కొత్త రూల్స్ అమలు నిలిపివేసింది. తదుపరి ఆదేశాలిచ్చే వరకు 2012 నాటి పాత మార్గదర్శకాలే కొనసాగుతాయని స్పష్టం చేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా యూజీసీ న్యూ రూల్స్‌కు వ్యతిరేకంగా జనరల్ కేటగిరి విద్యార్థులు, పౌరులు ఉద్యమం చేస్తున్న సంగతి తెలిసిందే.

# తెలంగాణలో పట్టణ పోరుకు రంగం సిద్ధం !

ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగ. సవాళ్లు, ప్రతి సవాళ్లతో కాలం గడిపేయవచ్చు. అనుయాయులను గెలిపించుకునేందుకు ఆరాటపడం తప్ప మరోటి ఉండదు. మొన్నటికి మొన్న తెలంగాణలో గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సందడి ముగిసింది. ఇప్పుడు మున్సిపల ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ పార్టీల్లో హడావిడి జోరందుకుంది. పార్టీ పరంగానే ఎన్నికలు జరగనున్న కారణంగా అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే మున్సిపాలిటీల్లో పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో పట్టణాలు, గ్రేటర్ హైదరాబాద్ ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా మున్సిపల్ పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. బుధవారం నుంచి నామినేషన్ల ఘట్టం మొదలయ్యింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. మొత్తంగా పంచాయితీ తరవాత ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల పక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యింది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగా ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. షెడ్యూల్ విడుదలతో పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని పట్టణాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో అభ్యర్థులు తలమునకల య్యారు. సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గు చూపుతారు. పురపోరులో పాల్గొనదల్చిన అభ్యర్థులు ఇప్పటికే భారీగా ఖర్చు పెట్టారు. ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇదిలా ఉంటే పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ గుర్తింపు ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించు కునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి




చేపట్టబోతున్నారు. పట్టణాలు, వార్డుల్లో మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుం డటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుం దనే బాధ కూడా అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా పట్టణాల్లో హడావి డి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

# హెచ్-1బీ వీసాల దుర్వినియోగం


## • విచారణకు దిగిన టెక్సాస్

**న్యూయార్క్,జనవరి29:** హెచ్-1బీ వీసాల దుర్వినియోగం ఆరోపణలపై టెక్సాస్ చర్యలు చేపట్టింది. స్థానికంగా ఉన్న కొన్ని సంస్థలను లక్ష్యంగా చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టింది. ఈ మేరకు టెక్సాస్ ఆఫీస్ ఆఫ్ అటార్నీ జనరల్ తాజాగా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఉత్తర టెక్సాస్‌కు చెందిన మూడు సంస్థలకు సివిల్ ఇన్వెస్టిగేషన్ డిమాండ్స్ జారీ చేసినట్లు అటార్నీ జనరల్ కెన్ పాక్స్‌టన్ ఆ ప్రకటనలో వెల్లడించారు. దీంతో ఆ కంపెనీలు తమ వ్యాపార కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, నియామక విధానాలకు సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ కంపెనీలు 'ఘోస్ట్' సంస్థలను సృష్టించి హెచ్-1బీ వీసాలను పొందేందుకు మోసపూరిత విధానాలను అనుసరించి ఉంటారని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. అయితే, ఆ కంపెనీలు ఏంటనే వివరాలను మాత్రం అటార్నీ జనరల్ కార్యాలయం వెల్లడించలేదు. హెచ్-1బీ వీసా కార్యక్రమం దుర్వినియోగంపై పెద్దఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతోన్న వేళ.. టెక్సాస్ ఈ దర్యాప్తు చేపట్టడం స్థానికంగా ప్రాధాన్యం సంతరించు




కుంది. ఇప్పటికే కొత్త హెచ్-1బీ వీసా దరఖాస్తులను తక్షణం నిలిపివేయాలని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంస్థలు, విశ్వవిద్యాలయాలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. హెచ్-1బీ వీసాల జారీ దుర్వినియోగం అవుతోందని, స్థానిక ఉద్యోగాలు అమెరికన్ కార్మికులకే చెందాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రెగ్ అబాట్ ప్రకటించారు.2027 మే 31 వరకు ఈ నిర్ణయం అమలులో ఉంటుందన్నారు.


# చర్చలతోనే జల సమస్యల పరిష్కారం



తెలంగాణ ప్రభుత్వానికి ట్రైబ్యునల్--1 ప్రకారం, వారి కృష్ణా జలాల వాటా ఎంతో, ఇప్పుడు ట్రైబ్యునల్--2 ముందు వారి అవసరాలకు ఎన్ని జలాలు అవసరమో ఇంకా స్పష్టత కొరవడినట్టుగా గోచరిస్తోంది. పైగా గందరగోళం రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. తాజాగా వారి వాటా బచావత్ ట్రైబ్యునల్ వెలువరించిన తీర్పు ప్రకారం, 299 టీఎంసీ లకు అదనంగా, 490 టీఎంసీలు అంటున్నారు. 555 టీఎంసీలు అవసరమని ట్రైబ్యునల్--2 ముందు విన్నవించుకున్నట్టు చెబుతున్నారు. ఈ సంఖ్య ఏ విధంగా లెక్క కడితే వస్తుందో ఎవరూ చెప్పలేరు. తెలంగాణ ట్రైబ్యునల్--2 ముందు మొదటగా వారి అవసరాలు 599 టీఎంసీలు నికర వినియోగంగా చూపించారు. ప్రభుత్వం మారాక దీనిని 763 టీఎంసీలుగా మార్చారు. ట్రైబ్యునల్ ముందు తెలంగాణ తుదివాదనలు పూర్తయిపోయాయి. తమ తుది వాదనలు పూర్తయ్యాక కూడా వారి వాటాలపై స్పష్టత రాకపోవడం విడ్డూరమనిపించదా ఇంకా వేర్వేరు వ్యాఖ్యలు వినిపించవలసిన అవసరం ఏముందిన్యాయస్థానాలు తమ తీర్పులను అమలులో ఉన్న చట్టాల ఆధారంగా ఇస్తాయి. భావావేశాలు, మనోభావాలు, విశ్వాసాల ఆధారంగా పరిష్కరించవు. బచావత్ ట్రైబ్యునల్ నీటి వాటాలను ఏ ప్రాతిపదికన నిర్ణయించాలి అన్న అంశంపై విస్తృత అధ్యయనం చేసి వాటిని సుదీర్ఘంగా వివరించి తీర్పు చెప్పింది. మొట్టమొదటిగా విచారణ సమయానికి వినియోగంలో ఉన్న ప్రాజెక్టులకు ప్రథమ ప్రాధాన్యాన్ని ఇచ్చింది. అప్పటికే ఆ ప్రాజెక్టుల వినియోగంలో ఉన్న ఆయకట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకోకపోతే ఆ ప్రాంతాల్లో స్థిరపడిన ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అవుతుందని అది సమంజసం కాదని చెప్పింది. ఈ కోవలోనే కృష్ణా డెల్టాకు సింహభాగంగా 181.2 టీఎంసీలు, కేసీ కెనాల్‌కు 39.9 టీఎంసీలు లభించాయి. 1970 నాటికి నాగార్జునసాగర్ నిర్మాణం కీలక దశకు చేరుకొని పాక్షికంగా అమలులోకి రావటంతో ఆ ప్రాజెక్టు అవసరాలకు 281 టీఎంసీలకు కూడా ప్రాధాన్యం ఇచ్చింది. ఇందులో తెలంగాణ వాటాగా 99 టీఎంసీలు ఉన్నాయి. తెలంగాణ నీటి అవసరాలను అప్పటి ఆంధ్రప్రదేశ్ సమర్థవంతంగా సమర్పించలేదన్న వాదన సమర్థనీయం కాదని ప్రస్తుత ట్రైబ్యునల్ 2016లో చెప్పింది. ఇది రాజకీయ ఆరోపణే కానీ, ఏ చట్టాన్ని అతిక్రమించినది కాదు. తెలంగాణ నాయకుల ఇప్పటి వాదనలలో, ప్రకటనలలో, వివరణలలో ఏ సందర్భంలోనూ ఫలానా చట్టంలోని ఫలానా సెక్షన్ ఉల్లంఘన జరిగినట్లు ఆధారాలు ఉటంకించటం లేదు. అన్నీ రాజకీయ ప్రేరేపణ ఆధారితాలే. అమలులోకి రాని ట్రైబ్యునల్--2, 2013లో చేసిన కేటాయింపులు కూడా మొత్తం వారికి స్వీయ సమర్పణ చేసుకుంటున్నారు. సెక్షన్--3, ప్రాతిపదికన విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వ లేఖను పేర్కొంటూ, దీని ప్రకారం బచావత్ తీర్మానించిన 811 టీఎంసీల కేటాయింపును రద్దుగా భావించాలని వాదిస్తోంది. అంటే బచావత్ తీర్పులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేటాయింపులు మాత్రం పాక్షికంగా రద్దు అని వాదన. ఒక కార్యనిర్వాహక ఆదేశం ఒక చట్టాన్ని ఒక రాష్ట్రానికి అనుకూలంగా ఇంకొక రాష్ట్రానికి విరుద్ధంగా, పాక్షికంగా రద్దు చేయటాన్ని ఏ న్యాయస్థానమైనా సమర్థిస్తుందా ఎటు చూసినా 2002 సవరణ చట్టంలోని నాలుగవ నిబంధన ప్రకారం గానీ, 2014 రాష్ట్ర విభజన చట్టం ప్రకారం గానీ బచావత్ కేటాయింపులు మారే అవకాశాలు లేనే లేవు. మరి తెలంగాణ నాయకులు ఊహిస్తున్నట్లుగా కేటాయింపులలో సమూల మార్పులు జరుగుతాయో లేదో వేచి చూడాలి. ఒకవేళ మార్పులు వాళ్ళు కోరుకుంటున్నట్లు జరగకపోతే తెలంగాణ ప్రజానీకానికి ఏమి వివరణ ఇచ్చుకుంటారు సుప్రీంకోర్టుకు వెళ్లి, అది నిలిపివేస్తాం అంటారేమో. ఇన్ని సంవత్సరాల తరువాత వెలువడిన తీర్పును సుప్రీంకోర్టు ఏకపక్షంగా నిలిపివేస్తుందా ఆ తీర్పు చట్టాలను అనుసరించి ఉన్నప్పుడు అడ్డు తగులుతుందాతెలంగాణ ఒక సంగతి ఉపేక్షిస్తోంది. 2014 విభజన చట్ట ప్రకారం గానీ, లేక సెక్షన్--3 పరంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశంగానీ సమీక్ష అంతా 811 టీఎంసీలకు సంబంధించినదే. ట్రైబ్యునల్--2, కేటాయింపులు కూడా ఇరు రాష్ట్రాల మధ్య పంపిణీ అనుమానాస్పదమే. ఎందుకంటే ఆ కేటాయింపులు ఇంకా చట్టరూపం దాల్చలేదు కాబట్టి. ఈ పరిస్థితులలో సమీక్ష 811 టీఎంసీలను దాటి ఉండబోనందున మిగులు జలాల ఆధారంగా చేపట్టిన షెడ్యూల్--11 ప్రాజెక్టులకు కేటాయింపుల గురించి ట్రైబ్యునల్ తమ తీర్పులో ప్రస్తావించకపోవచ్చు. అప్పుడు భారీ ఎత్తున ఖర్చుపెట్టి నిర్మిస్తున్న లేక నిర్మించిన ఆ ప్రాజెక్టుల పరిస్థితి అనిశ్చితికి దారితీస్తుందని మర్చిపోతున్నారు. బచావత్ తీర్పు అమలులో ఉన్నంత కాలం ప్రస్తుత పరిస్థితి కొనసాగుతుంది. ట్రైబ్యునల్--2 అమలులోకి వస్తే ఈ ప్రాజెక్టులు మనుగడ సాగించాలంటే గోదావరి జలాల మళ్లింపు తప్ప ప్రత్యామ్నాయం లేదు. ఈ కేటగిరీలో తెలంగాణ ప్రాజెక్టులకు సుమారు 207 టీఎంసీల నీరు కావాలి.

# గణ రాజ్యమా గణతంత్రమా..

భారత రాజ్యాంగం మన రిపబ్లిక్‌ను గణ రాజ్యంగా పేర్కొంది. భారత పౌరుల పాస్‌పోర్ట్‌లో కూడా గణరాజ్యం అనే ఉంటుంది. అయితే మన రిపబ్లిక్ డే (జనవరి 26)ను అధికారికంగా భారత గణతంత్ర దినోత్సవంగా పిలవడం ఆనవాయితీగా ఉంది. ఇదొక చిన్న వ్యత్యాసం మాత్రమేనని మీరు భావించవచ్చు. బహుశా, అజాగ్రత్త వల్ల సంభవించిన అనాలోచిత తప్పిదంగా మీరు ఉపేక్షిస్తుండవచ్చు. ఒక సూక్ష్మమైన తేడాగా మీరు పరిగణిస్తుండవచ్చు. మన ప్రజాస్వామ్య వర్తమానం, భవితవ్యం గురించి నేను హిందీలో రాసిన పుస్తకం శీర్షిక 'గణరాజ్య కా స్వధర్మ్'. ఆ శీర్షిక 'గణతంత్ర కా స్వధర్మ్'గా ఉండాలని ప్రచురణకర్త ప్రతిపాదించారు. అయితే నేను పెట్టిన శీర్షికను మార్చవద్దని గట్టిగా చెప్పినప్పుడు ఆయన అభిప్రాయాలు పైన ప్రస్తావితమయినట్టుగా ఉన్నాయని నాకు అర్థమయింది.ఇది చాలా చిన్న తేడాగా కనిపిస్తుండవచ్చు గానీ ఆ స్వల్ప భేదాన్ని లోతుగా శోధించవలసి ఉన్నది. ఎందుకంటే గణతంత్రం, గణరాజ్యం అనేవి రెండు విభిన్న భావనలు. ఆ రెండిటికీ ఆంగ్లంలో ఒకే ఒక్క పదం ఉన్నది. ఆ మాట 'రిపబ్లిక్'. బాగా సుపరిచితమైన, ఆధిపత్య భావన అయిన గణతంత్రం నుంచి గణరాజ్యం భావనను వేరు చేయవలసిన అవసరమున్నది. అలా వేరు చేసినప్పుడే గణరాజ్యం భావనలో ఉన్న విశిష్ట అర్థాలను విశదం చేసుకోగలుగుతాము. మరీ ముఖ్యంగా మన గణరాజ్యం భావన కోల్పోయిన ఆ అర్థాలను మనం తిరిగి సాధించుకోగలుగుతాము. తద్వారా ఇప్పుడు మన ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కోగలుగుతాము. భారత గణ రాజ్యాన్ని సమున్నతం చేసుకునేందుకు ఇది అత్యవసరం.నేడు వాడుకలో ఉన్న ఈ రెండు పదాలలో ఒకటి తప్పు అని నేను సూచించడం లేదు. ఈ రోజుల్లోని నాయకుల వలే కాకుండా మన రాజ్యాంగ నిర్మాతలు, మన రిపబ్లిక్ తొలి సంరక్షకులు తాము ఉపయోగించే పదాల విషయంలో చాలా జాగ్రత్తగా, వివేచనాయుతంగా ఉండేవారు. జనవరి 26ను గణరాజ్య దినోత్సవంగా కాకుండా గణతంత్ర దినోత్సవంగా వారు పిలవడానికి సహేతుకమైన కారణాలు ఉండివుంటాయి. ఆ రెండు పదాలలో ఒకటి రెండో దాని కంటే మరింత ప్రామాణికమైనదని నేను చెప్పడం లేదు. నిజానికి గణతంత్రం, గణరాజ్యం అనే పదాలు ఇటీవలి కాలానివి (19 లేదా 20వ శతాబ్దానివి)అని సంస్కృత భాషా కోవిదులు చెబుతుంటారు. పురాతన భారతదేశంలో రిపబ్లిక్‌లను 'గణరాజ్య' లేదా 'గణతంత్ర' అని కాకుండా 'గణ' లేదా 'సంఘ' అని మాత్రమే పిలిచేవారు. ఈ పదాలకు చారిత్రక వాస్తవాలు అయిన ప్రాచీన భారత 'గణాల'కు మధ్య ఒక ప్రత్యక్ష సంబంధమున్నదని నేను వాదించడం లేదు. ఆ పురాతన రాజకీయ నిర్మాణాలను ఆధునిక ప్రజాస్వామిక గణ రాజ్యాలతో పోల్చవద్దని చరిత్రకారులు హెచ్చరిస్తున్నారు. బుద్ధుడి కాలంలోని వైశాలి, లిచ్ఛవీ గణ రాజ్యాలు వంశపారంపర్య కులీన పాలనా వ్యవస్థలే గానీ మనం అర్థం చేసుకునే ఆధునిక ప్రజాస్వామ్యాలు కానే కావు. చెప్పవచ్చినదేమిటంటే గణతంత్రం, గణరాజ్యం భావనల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించి, వాటి ప్రత్యేకతలను, అవి పురిగొల్పే భిన్న రాజకీయ సంభావ్యతలను అర్థం చేసుకుని, మన ప్రజాస్వామ్య వర్తమాన సమస్యలను అధిగమించేందుకు స్ఫూర్తి పొందాలి.



## ఒప్పుకోకుంటే లేచి పోదామనుకున్నం



'మహానటి' కీర్తి సురేష్ తన చిన్ననాటి స్నేహితుడు, లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ ఆంటోనీ తట్టిల్‌ను ప్రేమ వివాహం చేసుకుని అభిమానులను సర్ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా తన ప్రేమ, పెళ్లికి సంబంధించిన కొన్ని షాకింగ్ విషయాలను కీర్తి సురేష్ తాజాగా పంచుకుంది. తాము 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నామని, ఒకానొక దశలో తమ పెళ్లికి పెద్దలు అంగీకరించకపోతే 'లేచిపోయి' పెళ్లి చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. తమ పెళ్లి ఇంత వైభవంగా, అందరి సమక్షంలో జరుగుతుందని తాము అస్సలు ఊహించలేదని, కానీ చివరికి పెద్దల అంగీకారంతో గోవాలో కుటుంబ సభ్యుల మధ్య తమ వివాహం వేడుకగా జరిగిందని కీర్తి పేర్కొంది.

పెళ్లి సమయంలో జరిగిన భావోద్వేగ క్షణాలను గుర్తు చేసుకుంటూ, ఎప్పుడూ చాలా ధైర్యంగా, దృఢంగా ఉండే ఆంటోనీ తాళి కట్టే సమయంలో తొలిసారి ఎమోషనల్ అయ్యాడని ఆమె తెలిపింది. ఆయన కళ్లలో నీళ్లు చూడటంతో తాను కూడా భావోద్వేగానికి లోనయ్యానని, 15 ఏళ్ల నిరీక్షణ కేవలం 30 సెకన్ల మంగళసూత్ర ధారణతో ఒక అందమైన బంధంగా మారిందని కీర్తి ఆనందం వ్యక్తం చేసింది. ఆ క్షణం ఒక కల నిజమైనట్లు అనిపించిందని, ఆ ఆనందంలో కన్నీళ్లు ఆగలేదని ఆమె చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కీర్తి సురేష్ తన వైవాహిక జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే, వరుస సినిమాలతో కెరీర్ పరంగా కూడా దూసుకుపోతోంది.



## వరుసగా సినిమాలతో ప్రభాస్ బిజీ

వరుసగా సినిమాలు పూర్తి చేయడంలో ప్రభాస్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ సాగుతుండగా, 'కల్కి2' సినిమానీ పట్టాలెక్కించాలని నిర్ణయించారు. విజయవంతమైన 'కల్కి 2898 ఏడీ'కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమే 'కల్కి 2'. నాగ్ అశ్విన్ కొంతకాలంగా ఈ సినిమా పూర్వ నిర్మాణ పనుల్ని చేస్తూ వస్తున్నారు. వచ్చే నెలలోనే ప్రారంభం కానున్న ఈ సినిమాకీ ప్రభాస్ కొన్ని రోజులు డేట్స్ కేటాయించినట్టు తెలుస్తోంది. అంటే... మళ్లీ మూడు సినిమాల్ని ఒకేసారి ముందుకు నడిపిస్తారన్నమాట. 'ది రాజాసాబ్' ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఆయన కొత్త సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే ఉద్దేశంలో ఉన్నట్టు తెలుస్తోంది. నిజానికి ఒక సినిమా పూర్తయ్యాక మరొక సినిమా అనే పద్ధతికి ఎప్పుడో ఫుల్‌స్టాప్ పెట్టేశారు ప్రభాస్. ఆయన కొంతకాలంగా ఒకేసారి రెండు, మూడు చొప్పున సినిమాల్ని ముందుకు నడిపిస్తున్నారు. 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉన్న సమయంలోనే, 'కల్కి 2898 ఎ.డి', 'ఫౌజీ' సినిమాల్నీ చేశారు. దేశవ్యాప్తంగా బలమైన మార్కెట్ ఉన్న ఆయన కోసం పలు కథలు సిద్ధం అవుతున్నాయి. అన్నీ కూడా పాన్ ఇండియా స్థాయిలో, భారీ హంగులతో రూపొందుతున్న కథలే. ఏడాదికి రెండు సినిమాలైనా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో ఆయన ఆయా ప్రాజెక్టుల్ని వెంట వెంటనే పట్టాలెక్కిస్తూ వాటి కోసం డేట్లు కేటాయిస్తున్నారు.

## హైప్ క్రియేట్ చేసినా.. ప్రేక్షకులు ఆదరిస్తారా అన్నదే ముఖ్యం

### సినిమాల తీరుపై నటుడు విజయ్ సేతుపతి కామెంట్స్



తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ యాక్టర్ విజయ్ సేతుపతి. ప్రస్తుతం అరవింద్ స్వామితో కలిసి గాంధీ టాక్స్ సినిమాలో నటిస్తున్నాడు. సాదాసీదా నటనతో ప్రేక్షకులను కట్టిపడేయడం ఈ టాలెంటెడ్ నటుడి స్పెషాలిటీ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు మక్కళ్ సెల్వన్. ఈ రోజుల్లో చాలా మంది యాక్టర్లు, డైరెక్టర్లు తమ సినిమాలు ప్రేక్షకులను ఆకర్షించేందుకు హైప్ క్రియేట్ చేసేందుకు ఏదో ఒక విషయాన్ని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తుంటారని తెలిసిందే. విజయ్ సేతుపతి తన అప్‌కమింగ్ మూకీ సినిమా 'గాంధీ టాక్స్' గురించి మాట్లాడాడు.. డైలాగ్స్ లేకుండా ఎమోషన్స్‌తో ప్రేక్షకులతో దగ్గరయ్యేందుకు రెడీ అవుతున్నారు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి. ప్రేక్షకులకు వినోదం కోసం థియేటర్లకు వస్తారు కాబట్టి ఫిల్మ్‌మేకర్స్ ప్రేక్షకులు అర్థం చేసుకోలేని విధంగా సినిమా తీయొద్దని సూచించాడు విజయ్ సేతుపతి. ఓ వైపు ప్రయోగాలకు వెల్ కమ్ చెబుతూనే.. మరోవైపు ప్రేక్షకులు ప్రత్యేకించి డబ్బులు చెల్లించి సినిమా చూసేందుకు వస్తున్నప్పుడు వారికి ఖర్చు భారమనిపించేలా సినిమా ఉండకూడదని అన్నాడు విజయ్ సేతుపతి. గాంధీ టాక్స్ స్పెషల్ సినిమా ఏం కాదు.. కానీ సరికొత్త సినిమా చూసిన అనుభూతిని మాత్రం తప్పకుండా ఇస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. సినిమా సంప్రదాయ ఫార్మాట్ ను ఫాలో అవకపోవడంతో గాంధీ టాక్స్ చిత్రాన్ని ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో టీం మెంబర్స్ అంతా మొదట ఆందోళన చెందారని.. అయితే దగ్గరి స్నేహితులకు స్పెషల్ స్క్రీనింగ్ వేసిన తర్వాత పాజిటివ్ స్పందన వచ్చిందని.. దాంతో సినిమాపై నమ్మంక పెరిగిందన్నాడు విజయ్ సేతుపతి. అయితే వారిచ్చిన ఫీడ్ బ్యాక్ సినిమా మార్కెట్ కోసం ఉపయోగపడదని కూడా చెప్పాడు. టీం అంతా ముందుగా ఈ చిత్రాన్ని సూపర్ హిట్ అవుతుందని ఆశలు పెట్టుకున్నారు. కానీ వారిప్పుడు సినిమా హిట్టవ్వాలని కోరుకుంటున్నారని చెప్పుకొచ్చాడు.



## యుఫోరియాతో విజయం సాధిస్తా: గుణశేఖర్

కొన్ని సంవత్సరాలు సినిమాలకు దూరంగా విలువైన సమయాన్ని వృథా చేశానని దర్శకుడు గుణశేఖర్ చెప్పారు. కానీ, ఇప్పుడు పూర్తిగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఇకపై ఎలాంటి విరామం లేకుండా నిరంతరం సినిమాలు చేస్తానని, బలమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకురావడమే తన లక్ష్యమని వెల్లడించారు. ప్రస్తుతం ఆయన యుఫోరియా సినిమాతో ముందుకు వచ్చారు. ప్రేమ కథలనైనా, దేశభక్తి చిత్రాలైనా, చారిత్రక సినిమాలనైనా తనదైన శైలిలో తెరకెక్కించగల దర్శకుడు గుణశేఖర్. ఇప్పుడాయన 'యుఫోరియా'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్ గురించి మాట్లాడారు. కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదని 'యుఫోరియా'తో హిట్‌ను సొంతం చేసుకుంటానన్న నమ్మకం ఉందన్నారు. గతంతో పోలిస్తే తన అనుభవం, ఆలోచనా విధానం ఇప్పుడు మరింత ఉన్నతస్థాయికి చేరాయన్నారు. రాబోయే ప్రాజెక్టులు మరింత ప్రత్యేకంగా ఉంటాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. 1992లో ఇండస్ట్రీకి వచ్చిన గుణశేఖర్ వరుస సినిమాలతో అలరించారు. 2015లో 'రుద్రమదేవి' తర్వాత 8 సంవత్సరాలు విరామం తీసుకున్నారు. తర్వాత 2023లో సమంతతో 'శాకుంతలం' తీశారు. అది కూడా అనుకున్నస్థాయిలో విజయం సాధించలేదు. ఇప్పుడు మూడేళ్ల తర్వాత 'యుఫోరియా' అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. నేటి యువతకు, కుటుంబ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే వైవిధ్యమైన కథతో రూపొందిన చిత్రమిదని ఆయన తెలిపారు. భూమిక, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి ప్రధాన పాత్రలు పోషించారు.

## అమ్మా నీ ఆశీర్వాదమే నా బలం తల్లి అంజనాదేవి పుట్టినరోజు చిరు పోస్ట్



పదవులు, ఖ్యాతి, పేరు ఎంత ఉన్నా.. తల్లి ముందు మాత్రం ప్రతి కొడుకు చిన్నవాడే. అదే విషయాన్ని మరోసారి నిరూపించారు మెగాస్టార్ చిరంజీవి. కోట్లాది మంది అభిమానులకు ఆయన లెజెండ్ అయినా, తన తల్లి అంజనా దేవి ముందు మాత్రం ఒక సాధారణ కుమారుడిగా మారిపోతారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి చేసిన భావోద్వేగ పోస్ట్ ఇప్పుడు అభిమానులను హత్తుకుంటోంది. జనవరి 29 అంజనా దేవి పుట్టినరోజు కావడంతో, చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. 'అమ్మా.. నీ ఆశీర్వాదమే నా బలం. పుట్టినరోజు శుభాకాంక్షలు' అంటూ ఎక్స్ లో ఓ ఎమోషనల్ మెసేజ్‌ను పంచుకున్నారు. ఈ సందేశంతో పాటు ఒక ప్రత్యేక వీడియోను కూడా అభిమానులతో షేర్ చేశారు. ఆ వీడియోలో మెగా కుటుంబ సభ్యులందరితో కలిసి అంజనా దేవి గడిపిన అరుదైన క్షణాలు, కుటుంబ వేడుకల ఫోటోలు, మధురమైన జ్ఞాపకాలు కనిపిస్తున్నాయి. ఈ విజువల్స్ అభిమానులను మాత్రమే కాదు, సామాన్య ప్రేక్షకులను కూడా భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. వీడియో విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తూ అంజనమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చిరంజీవి తన తల్లిపై ఉన్న ప్రేమను ఎప్పుడూ దాచుకోరు. ప్రతి ఏడాది ఆమె పుట్టినరోజు, మదర్స్ డే వంటి సందర్భాల్లో తప్పకుండా ఆమెను గుర్తు చేసుకుంటారు. షూటింగ్‌లు, రాజకీయ కార్యక్రమాలు, ఇతర బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నా.. తల్లితో సమయం గడపడానికి చిరు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని సన్నిహితులు చెబుతుంటారు. కుటుంబ విలువలు, క్రమశిక్షణ, ఓర్పు, సహనం వంటి గుణాలు తన తల్లి నుంచే నేర్చుకున్నానని చిరంజీవి పలు సందర్భాల్లో వెల్లడించారు. మెగా కుటుంబానికి అంజనా దేవి ఒక అండగా, ధైర్యంగా ఉంటారని చిరు ఎప్పుడూ చెబుతుంటారు. గత ఏడాది కూడా ఆమె పుట్టినరోజును కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.

## జోర్డాన్ వెళుతున్న జూనియర్ ఎన్టీఆర్..



యంగ్ టైగర్ ఎన్టీఆర్, సంచలన డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో భారీ బడ్జెట్ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్డేట్ బయటకు వచ్చింది. సినిమా నెక్స్ట్ షెడ్యూల్ ఫిబ్రవరి 5 నుంచి జోర్డాన్ జరగబోతోందని తెలుస్తోంది. హైవోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను ఈ షెడ్యూల్ లో చిత్రీకరించబోతున్నారు. ఈ కీలక షెడ్యూల్ షూటింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లను చిత్ర యూనిట్ పూర్తి చేసింది. అయితే, షూటింగ్ ప్రారంభానికి రెండు, మూడు రోజుల ముందే జూనియర్ ఎన్టీఆర్ జోర్డాన్ కు వెళుతున్నట్టు సమాచారం. ముందే వెళితే అక్కడి వాతావరణానికి అలవాటు పడవచ్చనేది తారక్ ఆలోచనగా తెలుస్తోంది. మరోవైపు ఈ సినిమాపై ఇప్పటికే పాన్ ఇండియా లెవెల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తుందని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

